

ఆలయాభివృద్ధికి కృషి

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదివారం తాడ్వాయి మండలంలో పర్యటించారు. . సంతాయిపేట అటవీప్రాంతంలోని భీమేశ్వర స్వామి స్వయంభూలింగం క్షేత్రాన్ని, నాగిరెడ్డిపేట మండలం తాండూర్ శివారులో కాకతీయుల కాలంలో నిర్మించిన ప్రముఖ శైవక్షేత్రం త్రిలింగేశ్వరాలయాన్ని సందర్శించారు. త్రిలింగేశ్వరాలయం. అభివృద్ధికి రూ. కోటి కేటాయిస్తామని తెలిపారు. తాడ్వాయి మండలం చిట్యాలలో ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి, కలెక్టర్ సత్యనారాయణతో కలిసి మొక్కలు నాటారు.

– న్యూస్‌టుడే, నాగిరెడ్డిపేట

ఈనాడు కామారెడ్డి

సోమవారం 21 ఆగస్టు 2017 16 పేజీలు

మండలం	మద్నూర్	జుక్కల్	పెద్దకొడప్‌గల్	బిచ్కుంద	బీర్కూర్	నస్రుల్లాబాద్	బాన్సువాడ	పిట్లం	నిజాంసాగర్	నాగిరెడ్డిపేట	ఎల్లారెడ్డి	లింగంపేట	గాంధారి	సదాశివనగర్	తాడ్వాయి	రాజంపేట	భిక్కనూరు	కామారెడ్డి	రామారెడ్డి	మాచారెడ్డి	దోమకొండ	బీబీపేట
వర్షపాతం (సెం.మీ)	6.6	11.9	9.5	12.1	11.1	10.6	10.9	12.0	18.2	9.4	11.8	9.3	13.3	8.1	8.6	8.6	5.8	10.4	9.2	7.8	9.8	4.9

చినుకు వరదైంది

- జిల్లాలో విస్తారంగా వానలు
- సగటు 10 సెం.మీ వర్షపాతం



న్యూస్‌టుడే, కామారెడ్డి

వరుణుడు కరుణించాడు... భారీగా ముంచెత్తాడు.. జిల్లాలో శనివారం మధ్యాహ్నం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు సగటున 10 సెం.మీ.వర్షపాతం నమోదైంది. బీబీపేట, భిక్కనూరు మండలాల్లో మినహా మిగతా మండలాల్లో భారీ వర్షం పడింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా వాగులు ఉప్పొంగాయి.. జలాశయాలకు వరద వచ్చి చేరుతోంది.. చెరువులు.. కుంటలు జలకళతో తొణికిసలాడుతున్నాయి. మధ్యతరహా జలాశయాలైన సింగీతం.. కల్యాణి.. కౌలాస్ నాలాలకు భారీగా నీరు చేరుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద రాక ప్రారంభమైంది. కొన్ని రోజులుగా వర్షాలు లేక వాడిపోతున్న పంటలకు జీవం పోసినట్లు అయ్యింది.శనివారం భారీగా వర్షం కురవగా.ఆదివారం మోస్తరుగా కురిసింది.

జుక్కల్ నియోజకవర్గంలో పెసర నీట మునగగా, మద్నూర్ మార్కెట్‌యార్డులో వంద క్వింటాళ్ల పంట తడిసిపోయింది. గాంధారి మండలంలో వాగులో గల్లంతైన వ్యక్తి కోసం జాతీయ విపత్తు నివారణ బృందాన్ని రంగంలోకి దించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తక్షణం స్పందించేలా అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ఆదేశించారు.

వివరాలు... 7లో

- సింగీతం, కల్యాణి ప్రాజెక్టులకు జలకళ

నిజాంసాగర్‌లో అత్యధికం.. బీబీపేటలో అత్యల్పం

నిజాంసాగర్ మండలంలో అత్యధికంగా 18.2 సెం.మీ వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా బీబీపేట మండలంలో 4.9 సెం.మీ. నమోదైంది.

కొత్తనీరుతో పోచారం ప్రాజెక్టుకు జలకళ





కౌలాస్‌నాలా ప్రాజెక్టు ఎగువన నీరు

నిజాంసాగర్‌లోకి వరద

నిజాంసాగర్ : కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు జలకళ సంతరించుకొంది. ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు 2974 క్యూసెక్కుల చొప్పున వరద వచ్చి చేరుతోంది. సాయంత్రానికి 1899 క్యూసెక్కులకు తగ్గింది. మరో 24 గంటలు గడిస్తే మరింత తగ్గే అవకాశం ఉందని ఏఈ శివ తెలిపారు. ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టులో 1382.16 అడుగులతో 1.75 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఏఈ తెలిపారు. నిజాంసాగర్ ఎగువ భాగంలో సింగూరు ప్రాజెక్టులోకి 290 క్యూసెక్కుల నీరు వస్తోంది. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 520.782 మీటర్లతో 17.50 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఆయన తెలిపారు.

ప్రైవేటు పాఠానికి కొరత



డీఎస్సీ ప్రకటన వెలువడితే మరింత ఇబ్బందులే

కామారెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది.. విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయని చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. కానీ వీటిల్లో కూడా పరిస్థితి మరీ దారుణంగా ఉంది. జిల్లాలో చాలా ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు (మిగతా 7లో)

జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు : 198 | విద్యార్థుల సంఖ్య : 45,380

అమ్మా.. నేనీవెంటే..

ఇద్దరు కుమార్తెలు..
భర్త వదిలేసి వెళ్లిపోయాడు..
అయినా కష్టాన్ని నమ్ముకుంది..
పిల్లలను తీర్చిదిద్దింది..
పెద్దామెకు పెళ్లి చేసి అత్తారింటికి పంపింది..
చిన్నామెను తన వద్దే ఉంచుకొంది..
అల్లుడిని ఇల్లరికం తెచ్చుకొంది
ఆయనా ఇల్లొది వెళ్లిపోయాడు..
బాధపడుతూ బతుకుబండిని లాగుతోంది..
అంతలోనే అనారోగ్యంతో ఆమె
మృతిచెందింది.

అమ్మ మరణం తట్టుకోలేక 'అమ్మా..నే నీ వెంటే' అంటూ కుమార్తె కుప్పకూలి కన్ను మూసింది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండలంలో ఆదివారం చోటుచేసుకొన్న ఈ హృదయ విదారకర ఘటన అందరినీ కలిచివేసింది.

గోలిలింగాలకు చెందిన చెందిన కుర్మ రామవ్వ(45)కు ఇద్దరు కుమార్తెలు. చాలా రోజుల కిందటే ఆమె భర్త ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. పెద్ద కుమార్తె సాయవ్వకు పెళ్లి చేసి పంపించగా చిన్న కుమార్తె మల్లవ్వ(25) తన వద్దే ఉన్నారు. ఆమెకు పెళ్లి చేసి అల్లుడిని ఇల్లరికం తెచ్చుకొన్నారు. మల్లవకు ఒక కుమార్తె జన్మించగానే అల్లుడు సైతం ఇల్లొది వెళ్లిపోయాడు. రామవ్వనే కష్టపడి కుమార్తె, మనుమరాలును పోషిస్తోంది.

కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న రామవ్వ ఆదివారం తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందారు. తల్లి మరణాన్ని తట్టుకోలేని మల్లవ్వ సైతం రోదిస్తూనే ప్రాణాలు వదిలింది. ఇద్దరూ మృతిచెందడంతో మల్లవ్వ కుమార్తె పవిత్ర అనాథగా మారింది. – న్యూస్‌టుడే, నాగిరెడ్డిపేట



తల్లికుమార్తె కుర్మ రామవ్వ, ఎల్లవ్వ మృతదేహాలు


Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


కల్యాణి ప్రాజెక్టు గేట్లు ఎత్తి మంజీరాలోకి నీటి విడుదల

కల్యాణి కదంతొక్కింది

ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో కళ్యాణి ప్రాజెక్టుకు జలకళ సంతరించకొంది. ఆదివారం తెల్లవారుజాము వరకే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 409.50 మీటర్లతో నిండిపోయింది. నీటిని వరద గేట్ల ద్వారా విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గేట్లు మొరాయించడంతో ప్రాజెక్టు గేట్ల పైభాగం నుంచి వరద నీరు ప్రవహించింది. ఉదయం నాటికి కొంత మేరకు వరద ఉద్ధృతి తగ్గడం.. గేట్లు పనిచేయడంతో అధికారులు ఊపిరిపిల్చుకున్నారు. 400 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాల్వకు విడుదల చేస్తుండగా మరో 600 క్యూసెక్కుల నీటిని మూడు వరద గేట్ల ద్వారా మంజీరాలోకి విడుదల చేశారు. - న్యూస్‌టుడే, నిజాంసాగర్



'పుర'గా బాన్సువాడ

పంచాయతీ పాలకవర్గం తీర్మానం


బాన్సువాడ గ్రామ పంచాయతీ

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: బాన్సువాడ మేజరు పంచాయతీ పుర పాలక సంఘంగా మారడానికి అడుగు ముందుకు పడింది. మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి సూచనతో పంచాయతీ పాలకవర్గం పురగా మార్చడానికి అనుకూలంగా తీర్మానం చేసింది. ఇక ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమే ఆలస్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రస్తుతం ఇలా..: ప్రస్తుతం జనాభా సుమారు 35వేలు. 20వేల మంది ఓటర్లున్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం కనీసం 25 వేల జనాభా ఉన్న పంచాయతీలను పురపాలక సంఘాలుగా చేశారు. అప్పట్లోనే బల్దియాగా చేస్తారనుకున్నా..చేజారింది. ఇపుడు మంత్రి అన్ని వర్గాల అభిప్రాయం తీసుకున్న తర్వాత బల్దియాగా మార్చడానికి నిశ్చయించారు.


పురగా ఎందుకంటే..: పంచాయతీకంటే పురపాలక సంఘానికి నిధులు ఎక్కువగా వస్తాయి. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం సహకారం ఎక్కువగా ఉంటుంది. వివిధ పథకాల్లో నిధులు తీసుకువచ్చే వీలుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధులు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. తాగునీరు, మురుగువాడల అభివృద్ధి, వీధి దీపాలు, వివిధ పథకాల్లో అభివృద్ధికి నిధులు సమకూరనున్నాయి. ఇపుడు పంచాయతీకి వస్తున్న నిధుల కంటే నాలుగైదు రేట్లు నిధులు వస్తాయి.

మున్సిపాలిటీగా మారాలంటే

పంచాయతీలో జనాభా లెక్కల ప్రకారం కనీసం 25వేల జనాభా ఉండాలి. పంచాయతీ పాలకవర్గం తీర్మానం అవసరం. దాన్ని ప్రభుత్వానికి నివేదించాలి. రెండు కిలో మీటర్లలోపు ఉన్న పంచాయతీలను చేర్చుకునే అవకాశం ఉంటుంది. బాన్సువాడతో పాటు ఇతర సమీప పంచాయతీలను చేర్చుకోవాలనుకుంటే ఆ పంచాయతీల తీర్మానం తప్పనిసరి కావాల్సి ఉంటుంది.

ప్రస్తుతం ఆదాయం: బాన్సువాడ పంచాయతీలో 20 వార్డులున్నాయి. అన్ని రకాల ఆదాయం కలుపుకొని ఏడాదికి రూ.కోటి వరకు వస్తుంది. ఇందులో 70శాతం కార్మికుల వేతనాలకే సరిపోతుంది. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలు వస్తే సగం కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తోంది.

మున్సిపాలిటీ అయితే..పంచాయతీ మున్సిపాలిటీగా మారితే నిధులు ప్రవాహంలా వస్తాయి. ఏటా సాధారణ, రాష్ట్ర ఆర్థిక సంఘం, ఇతర నిధులన్నీ కలిపి సుమారుగా రూ.10కోట్లకుపైగానే నిధులు రానున్నాయి.


బాన్సువాడ పట్టణం

తీర్మానం చేశాం ...

రమేష్, పంచాయతీ కార్యదర్శి

బాన్సువాడను మున్సిపాలిటీగా చేయాలని పాలకవర్గం తీర్మానం చేసింది. మంత్రి పోచారం ప్రత్యేకంగా బాన్సువాడను మున్సిపాలిటీగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపుతున్నాం.

నేడు జిల్లా కేంద్రంలో ప్రజావాణి

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లా పాలన కేంద్రంలోని జనహిత సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజల నుంచి ఫిర్యాదులను, అర్జీలను స్వీకరిస్తారు. జిల్లా పాలనాధికారి, జేసీ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొననున్నారు.

నేడు డయల్ యువర్ ఎస్పీ

కామారెడ్డి, న్యూస్‌టుడే: పోలీసు శాఖకు సంబంధించి ప్రజలు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య జరగనుంది. 08468-222200 నంబర్‌కు ఫోన్‌చేసి సమస్యల్ని ఎస్పీ శ్వేత దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఫిర్యాదుదారులతో మాట్లాడి ఎస్పీ వివరాలు తెలుసుకోనున్నారు.

పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలి: పాలనాధికారి

భిక్కనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకొని దానిని సాధించే వరకు అహర్నిశలు శ్రమించాలని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ సూచించారు. ఆదివారం ఆయన భిక్కనూరు గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలు పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. లక్ష్యం లేకుండా చదవడం వల్ల ఉపయోగం లేదన్నారు. విద్యార్థి దశ నుంచే కచ్చితమైన లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించే వరకు విశ్రాంతి తీసుకోవద్దన్నారు. ప్రతి విద్యార్థి ఇంటివద్ద తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకోవాలన్నారు. లక్ష్యాలు సాధించే క్రమంలో కొన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురవుతాయన్నారు. కష్టపడకుండా ఎవరూ విజయం సాధించింది లేదన్నారు. మహనీయుల చరిత్ర చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అశోక్, ఆంజనేయశర్మ, బస్వారాజ్ తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న పాలనాధికారి సత్యనారాయణ

మతసామరస్యాన్ని పెంపొందించాలి

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మతసామర్యం పెంపొందించేలా తల్లిదండ్రులు చూడాలని అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ చెన్న శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం నగరంలోని అభ్యాస పాఠశాలలో పాఠశాల మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి మట్లాడారు. కులమతాలకు అతీతంగా ఉండటంలో మన దేశం ప్రపంచానికి ఆదర్శమని, అన్ని మతాల ఆచారాలు, పండగలను విద్యార్థులు ఆటపాటల రూపంలో చూపించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు పలు పండగలపై భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపే ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, ఇన్‌ఛార్జి మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వస్థలానికి చేరిన మృతదేహం

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: సౌదీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన నిజామాబాద్ నగరానికి చెందిన పెద్దవేని రాజేందర్‌గౌడ్ మృతదేహాన్ని ఆదివారం స్వస్థలానికి రప్పించారు. సౌదీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ విమానశ్రయానికి చేరుకున్న మృతదేహాన్ని ఆదివారం రాత్రి కుటుంబీకులకు అప్పగించారు. చంద్రశేఖర్ కాలనీకి చెందిన రాజేందర్‌గౌడ్ 9 నెలల కిందట బతుకుదెరువు కోసం సౌదీకి వెళ్లారు. అక్కడ గత నెల 11న ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అప్పటి నుంచి కుటుంబీకులు మృతదేహం కోసం నిరీక్షిస్తున్నారు. ఇటీవల తెలంగాణ గల్ఫ్ వెల్ఫేర్, కల్చరల్ ప్రెసిడెంట్ బసంత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహాన్ని రప్పించే విషయమై నిజామాబాద్ ఎంపీ కవితతో మాట్లాడారు. త్వరితగతిన మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించటంలో ఎంపీ కవితతో పాటు బసంత్ రెడ్డి కృషి చేశారు.

సెమిస్టర్ విధానానికి అంబేడ్కర్ దూరవిద్య శ్రీకారం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సెమిస్టర్ విధానానికి అంబేడ్కర్ దూరవిద్య శ్రీకారం చుట్టిందని కామారెడ్డి కేంద్ర సమన్వయకర్త కరుణాకర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన విద్యావిధానం విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం, యూజీసీ జారీచేసిన ఉత్తర్వుల మేరకు సీబీసీఎస్ విధానం అమలు చేస్తామన్నారు. ఈ విద్యాసంవత్సరం 2017-18 నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ కింద సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీఏ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టుల్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ విధానంలో విద్యార్థికి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందన్నారు. లోతుగా అధ్యయనం చేసేందుకు వీలుంటుందన్నారు. సమావేశంలో కేంద్రం ప్రతినిధి బాపురావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీలో ప్రవేశానికి ఈ నెల 24 చివరి గడువు

అంబేడ్కర్ దూరవిద్య ద్వారా డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 24 వరకు గడువు ఉందని సమన్వయకర్త కరుణాకర్ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంబీఏ, పలు డిప్లొమా, ధ్రువపత్ర కోర్సులకు ప్రవేశాలు చేపడుతున్నట్లు చెప్పారు.


మాట్లాడుతున్న అంబేడ్కర్ దూర విద్య కేంద్రం సమన్వయకర్త కరుణాకర్‌రావు

ఈనాడు సినిమాలు

ప్రియా 35 - ఫిదా
11:15, 2:15, 6:15, 9:10

ప్రియా 70 ఎంఎం - నేనే రాజు నేనే మంత్రి
11:15, 2:15, 6:15, 9:10

దర్శన్ - జయ జానకి నాయక
(11:15, 2:15, 6:15, 9:10)

శాంతి - లై
(11:15, 2:15, 6:15, రాత్రి 9:15)

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

బంగారం ధరలు

బంగారం 10 గ్రా (24 క్యారెట్స్) రూ. 30,100/-
వెండి (కిలో) రూ. 41,500/-

చికెన్ ధరలు

బర్డ్ లైవ్ : రూ.105 కిలో
విత్ స్కిన్ : రూ.141
స్కిన్‌లెస్ : రూ.176

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం


Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



శ్రీరాంసాగర్‌లోకి కొత్త నీరు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ఉద్ధృతి పెరిగిందని ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 5వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు(90 టీఎంసీలు). ప్రస్తుతం 1055.50 అడుగుల (9.656 టీఎంసీలు) నీరు ఉన్నట్లు ఎస్ఈ తెలిపారు. ఈ సంవత్సరం జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 1.656 టీఎంసీల వరద నీరు మాత్రమే ప్రాజెక్టులోకి వచ్చిందని ఆయన అన్నారు. గతేడాది ఇదే రోజు ప్రాజెక్టులో 1075.20 అడుగుల (40.203 టీఎంసీలు) నీరు నిల్వ ఉందన్నారు.

– న్యూస్‌టుడే, మెండోరా





ఆసరా.. గోసరా..!

- సమ్మెలో డాక్ సేవక్ ఉద్యోగులు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు విఫలం
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు



ఈ చిత్రంలో కనిపిస్తోంది నిజామాబాద్ గ్రామీణ మండల మల్కాపూర్ పంచాయతీ. కొందరు వృద్ధులు ఆసరా పింఛన్ కోసం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చారు. ప్రతి నెల పోస్టాఫీస్ గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆసరా పింఛన్ పంపిణీ చేస్తారు. ఈ నెలలో పింఛన్ డబ్బులు తీసుకునేందుకు వృద్ధులు కార్యాలయానికి వచ్చి ఎదురుచూస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోవడంతో కొద్దిసేపు కూర్చొని వెళ్లిపోయారు. గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది గత ఆరు రోజులుగా సమ్మెలో ఉండడంతో ఆసరా పింఛన్ల పంపిణీకి ఆటంకం కలుగుతుందనడానికి ఈ చిత్రమే నిదర్శనం.

4,15,923	3,63,800	50,053	రూ. 43.33 కోట్లు
ఉమ్మడి జిల్లాలో మొత్తం పింఛన్లు	పోస్టాఫీస్ సిబ్బంది ద్వారా తీసుకుంటున్న వారు	బ్యాంకు ద్వారా పొందుతున్న వారు	ప్రతి నెల పింఛన్ కోసం ఖర్చు చేస్తున్న సొమ్ము

– న్యూస్‌టుడే, నిజామాబాద్ సిటీ

పోస్టాఫీస్ డాక్ సేవక్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెకు దిగారు. గత ఆరు రోజుల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ఆసరా పింఛన్ పంపిణీని ప్రతి నెల డాక్ సేవక్ ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తుంటారు. పోస్టాఫీస్‌లు లేని గ్రామాలకు సిబ్బంది పంచాయతీలకు వచ్చి లబ్ధిదారులకు పింఛన్ వేలిముద్రలు తీసుకొని డబ్బులను ఇస్తుంటారు. అయితే ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లడంతో ఆసరా పింఛన్ల పంపిణీకి ఆటంకం కల్గింది. వాస్తవానికి ఈ నెల రెండో వారంలోనే పింఛన్ డబ్బులను పంపిణీ చేయాల్సి ఉండగా అవసరమైన డబ్బులు బ్యాంకులు ఇవ్వని కారణంగా ఆలస్యం జరిగింది. ఇంతలో ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లడంతో పింఛన్ల పంపిణీ మరింత జాప్యం కావడంతో వృద్ధులు పడరాని కష్టాలు పడుతున్నారు. ప్రతి రోజు పోస్టాఫీస్, గ్రామ పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా వారి గోసను ఎవరూ పట్టించుకోవడం లేదు.

పింఛన్ల వివరాలు		కామారెడ్డి జిల్లాలో	నిజామాబాద్ జిల్లాలో
వృద్ధాప్యం	:	47,684	62,657
వితంతు	:	48,197	68,858
వికలాంగులు	:	17,559	19,372
చేనేత	:	636	205
కల్లు గీత	:	672	1035
బీడీ కార్మికులు	:	36,411	96,219
ఒంటరి మహిళ	:	3,768	9,102
ఎయిడ్స్‌వ్యాధిగ్రస్తులు	:	1,478	2,070
నెలకు ఖర్చు చేసే నిధులు	:	రూ. 16. 52 కోట్లు	రూ. 26. 92 కోట్లు

ఉమ్మడి జిల్లాలో ఇలా..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆసరా, బీడీ కార్మికుల జీవన భృతి, ఒంటరి మహిళల భృతి.. ఇలా అన్నింటి లబ్ధిదారులు 4,15,923 మంది ఉన్నారు. వీరిలో 3,63,800 మంది పోస్టాఫీస్‌ల ద్వారా పింఛన్లు పొందుతున్నారు. ప్రతి నెల పింఛన్ రూపంలో ఉమ్మడి జిల్లాలకు కలిపి రూ. 43. 44 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ నిధులు ఆర్బీఐ ద్వారా నిజామాబాద్ ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయానికి వస్తుంటాయి. వచ్చిన నిధులను పోస్టాఫీస్‌లకు బ్యాంక్‌లు అందజేస్తాయి. ఈ నెలలో బ్యాంకుకు డబ్బులు వచ్చినా పోస్టాఫీస్‌లకు మంజూరు చేయలేదు. ఈ నిధులు ఈ నెల మొదటి వారంలోనే వచ్చి చేరాయి. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆసరా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

మున్సిపాలిటీల్లో పరిశీలిస్తే

ఉమ్మడి జిల్లాలోని నిజామాబాద్ కార్పొరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, కామారెడ్డి పురపాలక సంఘాల్లో అన్ని రకాల పింఛన్ లబ్ధిదారులు 50,053 మంది బ్యాంకు ద్వారా పింఛన్లను పొందుతున్నారు. సెర్ప్ నుంచి పింఛన్లకు సంబంధించిన నిధులు బ్యాంకులోకి రావడంతో ఇప్పుడిప్పుడే లబ్ధిదారుల ఖాతాలోకి వెళ్తున్నాయి. వాస్తవానికి ఈ నెల రెండో వారంలోనే పింఛన్ డబ్బులు రావాల్సి ఉండగా జాప్యం జరగడంతో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

బ్యాంకు ఖాతాలు తీయించినా..

పురపాలక సంఘాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆసరా లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాలు తీయించినా ఇప్పటికీ వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేకపోయారు. సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ఈ పరిస్థితి తలెత్తింది. ఆరు నెలల కాలం నుంచి గ్రామాల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతా, ఆధార్ నంబర్ వివరాలు తీసుకునే ప్రక్రియ ప్రారంభించారు. అయితే ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉంటే వెంటనే ప్రక్రియ పూర్తయ్యేది.

సమ్మె ఎప్పుడు వీడుతారో...

తమ డిమాండ్ల సాధన కోసం పోస్టాఫీస్ గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో పింఛన్ డబ్బుల పంపిణీ ఉమ్మడి జిల్లాలో జరగడం లేదు. కొన్ని చోట్ల పోస్టాఫీస్‌లు మూసి ఉంచారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 411 మంది డాక్ సేవక్ సిబ్బంది ఉన్నారు. వీరందరూ ప్రస్తుతం సమ్మెలో ఉన్నారు.

ముందస్తు ఏర్పాట్లు చేయలేదు


▼ డాక్ సేవక్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్తామని ముందుగానే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.

▼ వెంటనే స్పందించి బ్యాంకు నుంచి డబ్బులు తెప్పించి ఉంటే ఆసరా లబ్ధిదారులకు ఇప్పుడు ఇబ్బంది కలిగేది కాదు.

▼ బ్యాంక్‌ల నుంచి డబ్బులను తీసుకొని పంచాయతీ కార్యదర్శి ద్వారా పంపిణీ చేస్తే వృద్ధుల ఇబ్బందులు తీరుతాయి.

▼ పంచాయతీ కార్యాలయంలో శాశ్వత పోస్టాఫీస్ ఉద్యోగులను ఉంచి వారి పర్యవేక్షణలో పంపిణీ చేయాలి.

అడిగితే చెప్పడం లేదు



ప్రతి నెల పింఛన్ డబ్బులను పోస్టాఫీస్‌కు వెళ్లి తీసుకుంటాను. ఈ నెలలో కూడా వెళ్తే ఎప్పుడు ఇస్తారో ఎవరూ చెప్పడం లేదు. పంచాయతీ కార్యాలయానికి వెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు. వచ్చే డబ్బులు ఎంతో ఉపయోగపడేవి. ఈ నెలలో ఇప్పటికి డబ్బులు రాకపోవడంతో ఇబ్బందిగా ఉంది. **- మాధవ్, ఆసరా పింఛన్ లబ్ధిదారుడు, ముబారక్‌నగర్**

రోజు తిరిగిపోతున్నా..



ప్రతి నెల ముబారక్‌నగర్ పోస్టాఫీస్ కార్యాలయానికి వెళ్లి పింఛన్ డబ్బులు తీసుకుంటాను. ఈ నెలలో వెళ్తే ఎప్పుడు ఇస్తారో చెప్పడం లేదు. రోజు కార్యాలయానికి వెళ్తున్నా సరైన సమాచారం ఇచ్చేవారు లేరు. **- గంగారాం, ఆసరా పింఛన్‌దారుడు**

సమ్మె విరమించాలి

గ్రామాల్లో పోస్టాఫీస్ గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది సమ్మె చేయడంతోనే ఆసరా పింఛన్ల పంపిణీ చేయలేక పోతున్నాం. బ్యాంకు నుంచి డబ్బులను పోస్టాఫీస్‌లోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పోస్టాఫీస్ సిబ్బంది సమ్మె విరమిస్తే పింఛన్ డబ్బుల చెల్లింపు జరుగుతుంది. అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేరు. ఒక్కొక్కరు నాలుగు గ్రామాల చొప్పున ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. వారితో పంపిణీ చేయించడం ఇబ్బందిగానే ఉంటుంది.

- వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

కలగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం

కామారెడ్డి గ్రామీణం,న్యూస్‌టుడే: ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కలగానే మిగిలిందని తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యురాలు రమ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్యభట్ట కళాశాలలో జిల్లా సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కుల దురహంకార దాడులు జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. మహిళలపై దాడులు, హత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 97 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను 7 శాతం ఉన్న అగ్రవర్ణాల వారే పాలిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత ఎదురుచూసినా వారికి నిరాశే మిగులుతోందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించడం లేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే ఉద్యమిస్తామన్నారు. జిల్లా ఐకాస కన్వీనర్ మాట్లాడుతూ...దొరల పాలనను అంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా అధ్యక్షుడు సిద్ధిరాములు, డా. మల్లికార్జున్, డా. రమేశ్‌బాబు, ఫిరంగి రాజేశ్వర్, లచ్చయ్య, దేవుల, ప్రభాకర్, అనసూయ, వెంకట్‌గౌడ్, చంద్రశేఖర్, సబిత, బాలామణి, గణేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యురాలు రమ

కామారెడ్డి

నేడు శివాలయంలో అభిషేకాలు

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: కామారెడ్డి విద్యానగర్ శివాలయంలో సోమవారం శివ లింగానికి అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

సహచట్టం జాతీయ సెమినార్‌కు ఎంపిక

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తదిల్లీ విశ్వయువక్ కేంద్రం నిర్వహించే సహచట్టం జాతీయ సెమినార్‌కు కామారెడ్డికి చెందిన సహ చట్టం డైరెక్టర్ ఎం.ఎ.సలీం, జిల్లా అధ్యక్షుడు అంకం శ్యాంరావు ఎంపికయ్యారు. ఈ నెల 30, 31 తేదీల్లో ఒంగోలు జిల్లా సంతాయిపేట్ రంగాభవన్‌లో జాతీయస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర సహచట్టం కమిషనర్ మాడభూషి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

చోరీల నివారణకు గస్తీలు ముమ్మరం చేయాలి

ఈనాడు ఫోన్‌ఇన్‌లో ప్రజల మనోగతం

కామారెడ్డి, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లాలో చోరీల నివారణకు పోలీసు యంత్రాంగం గస్తీ ముమ్మరం చేయడంతో పాటు, అప్రమత్తంగా వ్యవహరించాలని 'ఈనాడు- ఫోన్ ఇన్'లో ప్రజలు అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఆయా ప్రాంతాలతోపాటు, జిల్లా కేంద్రంలో ఇటీవల వరసగా చోరీలు జరుగుతున్న తరుణంలో వీటి నివారణకు పోలీసులు ఏవిధంగా వ్యవహరిస్తే బాగుంటుందనే విషయంపై 'ఈనాడు' ఆదివారం ప్రజల నుంచి చరవాణి ద్వారా అభిప్రాయాలను స్వీకరించింది.

☛ జిల్లా కేంద్రంలో ఆయా కాలనీవాసులతో ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో ఆయా కాలనీవాసులతోపాటు, పోలీసులు సంయుక్తంగా గస్తీలు తిరిగితే బాగుంటుంది. పట్టుబడిన దొంగలపై కఠినంగా వ్యవహరించాలి. **- సంజీవరావు, హౌజింగ్‌బోర్డుకాలనీ**

☛ పోలీసులతోపాటు, ఆయా కాలనీల్లో నివసించే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలి. కాలనీవాసులు రాత్రి వేళల్లో వంతులవారీగా గస్తీ చేపట్టాలి. కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా అన్ని చోట్లా పోలీసులు పెట్రోలింగ్ చేయాలి. **- రాజేంద్రనాథ్, బాన్సువాడ**

☛ జిల్లా కేంద్రంలో ప్రధాన ప్రాంతాల్లోనే పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. కొన్ని కాలనీలు చివరన ఉండే ఇంటి వరకు వెళ్లరు. దీంతో దొంగలు అలాంటి ప్రాంతాల్ని ఎంచుకొని చోరీలు చేస్తున్నారు. **- సతీష్, కామారెడ్డి**

☛ జిల్లా కేంద్రంలో కొన్ని కాలనీల్లో, ప్రధాన మార్గాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిగా ఉంటుంది. అపరిచిత వ్యక్తులను గుర్తు పట్టలేని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో అన్ని చోట్లా తప్పనిసరిగా వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి. **- శివరాం, విద్యానగర్‌కాలనీ**

☛ జిల్లా కేంద్రంతోపాటు, అన్ని ప్రాంతాల్లో నిఘా పెరగాలి. అంతంత మాత్రంగానే పోలీసులు గస్తీ చేపడుతున్నారు. ఇతర రాష్ట్రాల వారు వచ్చి చోరీలకు పాల్పడుతున్నారనిపిస్తోంది. అపరిచిత వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలి. **- రవీందర్‌రెడ్డి, విద్యానగర్**

☛ చోరీలు తగ్గాలంటే నిఘా పెంచాలి. అంతంతమాత్రంగానే నిఘా ఉండడంతో వారు రెచ్చిపోతున్నారు. **- సత్యనారాయణ, దేవునిపల్లి**

☛ రైల్వేస్టేషన్, బస్టాండులలోనే పోలీసులు ఉంటున్నారు. మిగతా ప్రాంతాలను పట్టించుకోవడం లేదు. శివారు ప్రాంతాలపై దృష్టి పెడితే చోరీలు జరగవు. **- శంకరయ్య, సిరిసిల్లారోడ్డు**

☛ జన సంచారం ఎక్కువగా ఉంటే ప్రాంతాలు, సినిమా థియేటర్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో నిఘా ఉంచాలి. **- బాలయ్య, బాన్సువాడ**

☛ జిల్లా కేంద్రంలో ప్రతి కాలనీకి ఒక పోలీసు బాధ్యత అప్పగించాలి. **- శేఖర్, స్టేషన్‌రోడ్డు**

☛ కామారెడ్డి మండలం దేవునిపల్లి కాకతీయనగర్ కాలనీలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగటం లేదు. దీంతో చోరీలు జరుగుతున్నాయి. **- రవీందర్‌రెడ్డి, కాకతీయనగర్‌కాలనీ**

☛ పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేస్తున్నదీ, లేనిదీ పైస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలి. **- రాజు, కామారెడ్డి**

☛ అర్ధరాత్రి పోలీసు వాహనం గస్తీకి వచ్చే సమయంలో పెద్ద హారన్ కొడతారు. దీంతో చోరులు అప్రమత్తమై ఆ తర్వాత చోరీలకు పాల్పడుతున్నారు. పోలీసులు మఫ్టీల్లో తిరగాలి. **- శ్రీనివాస్, కామారెడ్డి**

☛ కామారెడ్డి మీదుగా పలు రైళ్లు తిరుగుతాయి. చోరీలకు పాల్పడి అర్ధరాత్రి సమయంలో రైళ్లలో పారిపోవడానికి అవకాశాలు ఉన్నాయి. రైల్వే స్టేషన్, బస్టాండ్లలో కొత్త వ్యక్తులపై నిఘా పెట్టాలి. **- వెంకటేశ్, ఎన్జీవోస్‌కాలనీ**

☛ కామారెడ్డి శివారు కాలనీలకు పోలీసులు రారు. ఇలాంటి చోట గస్తీ తిరగాలి. **- నరేశ్, కామారెడ్డి**

కురిసిన వర్షం.. సర్వత్రా హర్షం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలో ఆదివారం జోరుగా వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు వాన కురుస్తూనే ఉంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. స్టేషన్ రోడ్డు, నిజాంసాగర్‌రోడ్డు, సిరిసిల్లారోడ్డు మార్గంలో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయ్యప్పనగర్, వాసవీనగర్, ఉపాధ్యాయకాలనీ, బతుకమ్మకుంట, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడ్డారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.



కామారెడ్డి పెద్దచెరువుకు జలకళ



బతుకమ్మకుంటలో వరద కాలువ వద్ద..



కామారెడ్డి గాంధీనగర్‌లో తెగిన కాలువ



జిల్లాకేంద్రం అయ్యప్పనగర్‌లో...



43వ వార్డులో వరద ప్రవాహం...

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్ష

మల్కాపూర్, అంచనూర్(దోమకొండ), న్యూస్‌టుడే: దోమకొండ ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో సాక్షర భారత్ నూతన అక్షరాస్యులకు ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహించారు. దోమకొండ, బీబీపేట, లింగుపల్లి, మల్కాపూర్, అంచనూర్ గ్రామాల్లో జాతీయ సార్వత్రిక పాఠశాల పరీక్ష నిర్వహించారు. 98 శాతం మంది వయోజనులు పరీక్ష రాశారు. కార్యక్రమంలో సర్పంచులు, సాక్షరభారత్ ఎంసీవో చంద్రశేఖర్, గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

చిన్నమల్లారెడ్డి, అడ్లూర్, క్యాసంపల్లి, తిమ్మక్‌పల్లి, పాతరాజంపేట(కామారెడ్డి గ్రామీణం): కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి, తిమ్మక్‌పల్లి, అడ్లూర్, క్యాసంపల్లి, తిమ్మక్‌పల్లి గ్రామాల్లో ఆదివారం సాక్షరభారత్ కేంద్రాల ఆధ్వర్యంలో ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహించారు. సర్పంచులు రామాగౌడ్, భారతి, జయశ్రీ, రాములు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. 100 అభ్యాసకులు పరీక్షలు రాశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గంగాధర్, లక్ష్మి, ఉపసర్పంచి రాజిరెడ్డి, సాక్షరభారత్ మండల సమన్వయకర్త రవి, గ్రామ సమన్వయకర్తలు గంగామణి, భారతమ్మ, రమేశ్, రజిత, మల్లేశ్, శ్యామల, అంగన్‌వాడీ టీచర్ అరుణబాయి పాల్గొన్నారు.

మాచారెడ్డి: ఉమ్మడి మాచారెడ్డి మండలంలో ఏడు గ్రామాల వయోజనులకు జాతీయ సార్వత్రిక పాఠశాల పరీక్ష ఆదివారం నిర్వహించారు. ఒక్కో కేంద్రానికి 20 మంది చొప్పున ఏడు కేంద్రాల్లో 140 మంది ఈ పరీక్ష రాశారు. అన్నారం, మద్దికుంట, భవానీపేట, లచ్చాపేట, రత్నగిరిపల్లి, వాడి, మాచారెడ్డి గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల సమన్వయకర్త నర్సింలు, ఇన్విజిలెటర్లుగా క్షేత్రసహాయకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్కాపూర్‌లో పరీక్ష రాస్తున్న నూతన అక్షరాస్యులు



మాచారెడ్డిలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల సమన్వయకర్త నర్సింలు

గద్దె నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

గర్గుల్(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం గర్గుల్‌లో ఆదివారం దసరా ఉత్సవ గద్దె నిర్మాణానికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు భూమిపూజ చేశారు. ప్రతిఏటా గ్రామంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు గద్దె లేకపోవడంతో ఏర్పాటుకు మండల తెరాస యువజన అధ్యక్షుడు చింతర రవితేజగౌడ్ ముందుకొచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు సాయాగౌడ్, భీంరెడ్డి, కుమార్ గౌడ్, స్వామిగౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భాజపాలో పలువురి చేరిక



భాజపా కండువా కప్పి ఆహ్వానిస్తున్న మండలాధ్యక్షుడు దుంపల నర్సింలు

ఉప్పర్‌పల్లి(దోమకొండ), న్యూస్‌టుడే: బీబీపేట మండలం ఉప్పర్‌పల్లికి చెందిన పలువురు యువకులు ఆదివారం భాజపాలోకి చేరారు. భాజపా మండల అధ్యక్షుడు దుంపల నర్సింలు ఆధ్వర్యంలో కండువాలు వేసి ఆహ్వానించారు. మల్లేష్, యాదగిరి, శ్రావన్, ప్రశాంత్, భాస్కర్, రవీందర్, గణేశ్, తదితరులు పార్టీలో చేరినట్లు నర్సింలు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు రంజిత్‌గౌడ్, ప్రసాద్, వంశీలాల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దాతకు సన్మానం

భిక్కనూరు, న్యూస్‌టుడే: భిక్కనూరు సిద్ధిరామేశ్వరాలయానికి విరాళం ప్రకటించిన దంపతులను ఆలయాధికారులు ఆదివారం సన్మానించారు. మెదక్‌జిల్లా కేంద్రానికి చెందిన బూర్ల రాములు-సువర్ణ దంపతులు మండప నిర్మాణానికి తమవంతుగా రూ.25,116 విరాళం ప్రకటించారు. దీంతో ఆలయ ఈవో శ్రీధర్ వారిని సన్మానించారు. దాతలు స్పందించి ఆలయాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.



విరాళం ప్రకటించిన దంపతులను సన్మానిస్తున్న ఈవో శ్రీధర్

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8008709960 9959097634
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించగలరు. 8008756783 9133133280
ఈనాడు టోల్‌ఫ్రీ 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం॥ నుండి సా॥ 5.30 వరకు మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కామారెడ్డి

శివరామ మందిరంలో అన్నదానం

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండలోని శివరామ మందిరంలో శ్రావణ మాస ఉత్సవాల ముగింపు పూజలు ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి శారద, ఏఎంసీ వైస్ ఛైర్మన్ శేఖర్, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ రెడ్డి, ఈవో ప్రభు, ప్రతినిధులు రాజు, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న సర్పంచి శారద, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ శేఖర్

కేసీఆర్‌కు పురస్కారం హర్షణీయం

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: భారత ఆహార వ్యవసాయ మండలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యవసాయ నాయకత్వ పురస్కారానికి ఎంపిక చేయడం హర్షణీయమని తెలంగాణ జాగృతి కామారెడ్డి జిల్లా కన్వీనర్ అనంత రాములు, రైతు విభాగం కన్వీనర్ రామాగౌడ్ పేర్కొన్నారు. తెలంగాణాలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తాము ఆశిస్తున్నామన్నారు.

శుభాకాంక్షలు
మీ బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు, పుట్టినరోజు, వివాహ, పదవీ విరమణ సందర్భంగా తక్కువ ధరలో ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటు ను సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి
Cell: 80085 55083









జిల్లాకేంద్రం వీక్లీమార్కెట్‌లో.. బతుకమ్మకుంట చౌరస్తాలో నడి రోడ్డులో మార్గబిలం.. ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట.. 3వ వార్డులో..

అడుగేయాలంటే భయం

జిల్లాకేంద్రంలో మార్గబిలాలతో ఇక్కట్లు ● ప్రధాన ప్రాంతాల్లో చర్యలు కరవు

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

జిల్లాకేంద్రంలో రోడ్లపై అడుగు తీసి అడుగు వేయాలంటే భయం వేస్తోంది. వానాకాలంలో వరదనీటి తాకిడి కారణంగా ప్రధాన మార్గాల్లో మార్గబిలాలు, నాలాలు ఎక్కడపడితే అక్కడ తెరుచుకొని ఉన్నాయి. ప్రధాన ప్రాంతాల్లో వాహన చోదకులు, పాదచారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. గతంలో ఆయా ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులు భారీ వరదనీటి కాల్వలో, మురుగు నీటి కాల్వల్లో పడి మృతిచెందిన ఘటనలు ఉన్నాయి. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో పురపాలక యంత్రాంగం పర్యవేక్షణ లేక పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాకేంద్రంలో నెలకొన్న దుస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.

వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి చర్యలు చేపట్టడంలో యంత్రాంగం విఫలమవుతోంది. ప్రధాన ప్రాంతాల్లో మార్గబిలాలు మృత్యు కుహరాలుగా మారాయి. వానాకాలం తలెత్తే ఇబ్బందుల్లో ప్రధానంగా మార్గబిలాలను పరిశీలించి వాటిపై పైకప్పులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఆయా వార్డుల్లో అధికారులు, సిబ్బంది పర్యవేక్షించడం లేదు. ముందస్తుగా వార్డుల్లో పర్యటించి ఎక్కడైతే సమస్యలున్నాయో గుర్తించి మార్గబిలాలను మూసివేయాలి. వరదనీటి కాల్వలపై మూతలు ఏర్పాటు చేయాలి. బల్దియా ఇంజినీరు, ఏఈల పర్యవేక్షణ కొరవడింది. కార్యాలయం నుంచి కాలు బయట పెట్టడం లేదు. ఉన్నతాధికారుల చొరవ ఉంటేనే జిల్లా కేంద్రంలో సమస్యలు తీరే అవకాశం ఉంది.

సమస్యాత్మక ప్రాంతాలు

◆ జిల్లాకేంద్రంలో 10, 12, 14, 16వ వార్డుల్లో 10 మార్గబిలాలున్నాయి. ఇవి ప్రధాన మార్గంలో ఉండటంతో స్థానికులకు ఇక్కట్లు తప్పడం లేదు.

◆ 1, 2, 3, 5వ వార్డు పరిధిలో భారీ మురుగు నీటి కాలువలున్నాయి. వీటిపై పైకప్పులు లేవు. ఈ మార్గంలో పాదచారులు చీకట్లో కాలువల్లో పడి మృతిచెందిన ఘటనలు ఉన్నాయి.

◆ 6, 9వ వార్డుల పరిధిలో సిరిసిల్లరోడ్డు, అయ్యప్పనగర్‌లోని 6 ప్రాంతాల్లో మార్గబిలాలు ఉన్నాయి. ఇక్కడ ఏళ్ల తరబడి మరమ్మతులు చేపట్టడం లేదు.

◆ 1వ వార్డు పంచముఖి హనుమాన్ కాలనీలో 3 మార్గబిలాలు ఉన్నాయి.

◆ 24, 25 వవార్డుల పరిధిలో నాలుగు మార్గబిలాలు ఉన్నాయి.

◆ 31, 32, 33 వవార్డుల పరిధిలో 12 మార్గబిలాలు ఉన్నాయి. ఇక్కడ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నిధులేవి?

వర్షాకాలం ముందస్తు చర్యలు చేపట్టేందుకు అదనపు నిధుల మంజూరీ జాడే లేదు. గతంలో కరవు నిధులు వచ్చినా తూతూమంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. మంజూరైన నిధుల వినియోగంలో నిర్లక్ష్యం నెలకొంది. వర్షాకాలంలో తగిన చర్యలకు నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉంది.

అధికారుల బాధ్యతారాహిత్యంతోనే..



జిల్లా కేంద్రంలో సరైన అధికారులు లేక సమస్య ఎదురవుతోంది. వానాకాలం దృష్ట్యా సిబ్బందికి చెప్పి సర్వే చేయిస్తాం. గత ఏడాది వినాయక చవితి వేడుకలప్పుడు కొన్ని మ్యాన్‌హోల్స్‌ను మూసివేశాం. ప్రస్తుతం ఈ విషయమై సమావేశం ఏర్పాటు చేసి చర్యలు చేపడతాను. **- సుష్మ, ఛైర్‌పర్సన్, కామారెడ్డి**

తగిన చర్యలు తీసుకుంటాం



జిల్లాకేంద్రంలో మార్గబిలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి తగిన చర్యలు తీసుకుంటాం. వానాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమిస్తాం. అదనపు నిధుల కోసం ప్రతిపాదిస్తాం.

- శ్రీను, ఇన్‌ఛార్జి బల్దియా కమిషనర్



ఇసన్నపల్లిలో గొర్రెలు పరిశీలిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్

గొర్రెల పరిశీలన


ఇసన్నపల్లి(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలంలోని ఇసన్నపల్లిలో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను జడ్పీటీసీ నంద రమేశ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను కొందరు విక్రయిస్తున్నారనే సమాచారంతో ఇసన్నపల్లిలో గొర్రెలను పరిశీలించామన్నారు. కురుమ, గొల్లకు పంపిణీ చేసిన అన్ని గొర్రెలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిట్ల గొర్రెల చెవి పోగులను చూడగా అన్ని సక్రమంగానే ఉన్నాయన్నారు. ఎవరూ విక్రయించొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అమృతారెడ్డి, అందే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అమృతారెడ్డి

మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

భిక్కనూరు, న్యూస్‌టుడే: భిక్కనూరు మండలానికి ఈ నెల 22న విచ్చేస్తున్న మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని తెరాస మండలాధ్యక్షుడు బాణాల అమృతారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడారు. మంగళవారం పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బస్వాపూర్, భిక్కనూరుకు వస్తున్నారన్నారు. బస్వాపూర్ ఉన్నత పాఠశాలలో నాలుగు అదనపు గదులకు భూమిపూజ చేసిన తర్వాత భిక్కనూరు గ్రామ పంచాయతీ భవనం సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్, అందే మహేందర్‌రెడ్డి, నర్సింలు, సుబ్బారావులు పాల్గొన్నారు.



రిలే దీక్షలో కూర్చున్న కరాటే విద్యార్థులు

81వ రోజుకు రిలే దీక్షలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ.. డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు ఆదివారం నాటికి 81వ రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలో కరాటే విద్యార్థులు కోడూరి సాయినాథ్‌గౌడ్, కామిండ్ల రాహుల్, గూనోల్ల శ్రీనివాస్, మాస్టరు అనుమాల శ్రీనివాస్ కూర్చున్నారు. వివిధ సంఘాలు, పార్టీల వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సాధన సమితి కన్వీనర్ నర్సయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు రవికుమార్, రాజేశ్, గోపాల్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

పెద్దమల్లారెడ్డి(భిక్కనూరు): మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్ ఆదివారం మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను వాడడం వల్ల జలకాలుష్యం ఏర్పడుతుందన్నారు. పాఠశాల విద్యార్థులు మట్టి గణపయ్యలను తయారు చేసి గ్రామస్థులకు అందివ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అమృతరెడ్డి, అందే మహేందర్‌రెడ్డి, సాయాగౌడ్, లింగం పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్

రాజీవ్ గాంధీకి నివాళులు

భిక్కనూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ చూపిన బాటలో యువత నడుచుకుంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పీపీసీ కార్యదర్శి నల్లవెల్లి అశోక్, ఎడ్ల రాజిరెడ్డి, లింబాద్రి, బల్యాల రేఖ, కుంట మల్లారెడ్డి, సిద్ధాగౌడ్, లింగారెడ్డి, దయాకర్ రెడ్డి, ఉదయ్‌శర్మ, నర్సింలు, సుదర్శన్, వెంకటి పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి నర్సయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచి లక్ష్మీనారాయణ, నాయకులు గోపాల్‌రెడ్డి, మధు, షమ్మీ, సాహెబుగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: మాచారెడ్డి మండలంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాచారెడ్డి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, అస్లాం, అలీఖాన్, వెంకటి గౌడ్, సీతారాం, కిషన్ గౌడ్, ఈరం లింగం, గంగుల నారాయణ, స్వామి పాల్గొన్నారు.



భిక్కనూరులో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT




సింగీతం ప్రాజెక్టు అడ్డుగోడపై నుంచి మంజీరాలోకి పరవళ్లు

సింగీతం పరవళ్లు

ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో సింగీతం ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద వచ్చి చేరింది..దీంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 416.50 మీటర్లు జలకళను సంతరించుకుంది. వరద నీటి ఉద్ధృతి పెరగడడంతో ప్రాజెక్టు అడ్డు గోడ పైనుంచి మూడువేల క్యూసెక్కుల నీరు మంజీరాలోకి పొంగిపొర్లుతోంది.దీంతో పాటు మూడు వరద గేట్ల ద్వారా 700 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాల్వకు విడుదల చేస్తున్నారు.

న్యూస్‌టుడే, నిజాంసాగర్



'ఈనాడు' స్వచ్ఛభారత్ తెలంగాణకే ఆదర్శం

ఆర్మూర్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో 150 వారాలుగా నిరాటంకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆర్మూర్ శాసన సభ్యుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రశంసించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో పార్టీలకు, వర్గాలకు, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారితో స్వచ్ఛభారత్ కమిటీ ఏర్పాటు చేసి 'ఆదివారం-మూడు గంటలు' అనే నినాదంతో, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం 150వ వారోత్సవం, పునరంకిత సభ ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తన నియోజకవర్గంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని రెండు సంవత్సరాల తొమ్మిది మాసాల నుంచి ప్రతి వారం నిర్వహించడం గొప్ప విషయమని, తనకు గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవల ఎంపీ కవితతో పాటు తాము దిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని కలిసిన సందర్భంలో ఆర్మూర్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ గురించి ప్రస్తావించానని తెలిపారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛభారత్ ప్రతినిధులు

ప్రమాదపు అంచున వంతెన

జిల్లా కేంద్రం హౌజింగ్‌బోర్డు కాలనీ శివారులో హైదరాబాద్ వైపు వెళ్లటానికి రెండు వంతెనలు ఉన్నాయి. ఒక వంతెన విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు గత ఏడాది కాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. అయినా పనులు పూర్తి కాలేదు. గత ఏడాది సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ వంతెనలు ప్రమాదకంగా మారాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మళ్లీ వాగులు ప్రవహిస్తున్నాయి. వంతెన కింద మట్టి పోయింది. కొన్ని ఇసుక సంచులు ఇలా వేశారు. నిత్యం వందల వాహనాలు ఈ మార్గంగుండా వెళ్తాయి. ఉన్నతాధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం



హౌజింగ్‌బోర్డు కాలనీ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న వంతెన

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్ టీకాప్స్ గ్లాస్ మీఇంటి వద్దనే తయారుచేస్తు అదనంగా సంపాదించండి. మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్స్ పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 91214 16674.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57458.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

FOR SALE

NZB కంఠేశ్వర్‌లో ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఫర్నీఛర్ మరియు అడ్డతో, మాస్టర్లు, క్లీనర్లతో సహా అమ్మబడును. సంప్ర॥ ✆: 8522002818, 9848971908.

BUILDING & CONSTRUCTION

Wallputty & Steel MYK Laticrete Wallputty Steel TMT(550), Distributor : Srisatyam Tils & Steels, Mubaraknagar, NZB. ✆: 9848940120.

TO-LET

నిజామాబాద్‌లో వినాయక్‌నగర్ లక్ష్మి TVS షోరూంపైన 2nd Floorలో సింగిల్ బెడ్‌రూం అద్దెకు ఇవ్వబడును. రెసిడెన్షియల్‌కు & కమర్షియల్‌కు అనువైనది. సం॥ ✆: 9949145708.

EDUCATION

Cocaching for SI & Police Arithmetic & Reasoning VI to X Home Tuitions. Contact. ✆: 9849292150.

HOME TUTIONS

NZB నాందేవ్‌వాడలో మార్నింగ్ 10 to 2 PM వరకు ట్యూషన్ చెప్పటానికి Govt. రిటైర్డ్ టీచర్ (Lady) కావలెను. Hindi & English. ✆: 9394688740, 9396423010.

MARRIAGE SERVICES

అనంతలక్ష్మి మ్యారేజ్‌బ్యూరో మున్నూరుకాపు, రెడ్డి, పద్మశాలి, అవుసలి కులస్థులతో పాటు అన్ని కులాలకు పెళ్ళి సంబంధాలు చూడబడును. అంకం మురళీధర్, RR 'X' Road, NZB. ✆ : 9502034085.

JOBS

Wanted Teachers Similes Required Lady Teachers to Teach all Subjects Nursery to V Class. Smiles The School, Armoor. Con: 9849807700.

Wanted Experienced Lady Teachers to Teach all Subjects in E/M for I to V Classess Amma Maya Montessory School, Opp: SBH Lane, NZB. Contact: 7396795518.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు Supervisors, Helpers, Incharges కావలెను. జీతం: 16,000+ O.T కలదు. రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238.

లక్ష్మి TVS 2 వీలర్ షోరూమ్‌లో పనిచేయుటకు ఆఫీస్‌బాయ్, వాషింగ్ బాయ్ & సెక్యూరిటి గార్డ్ కావలెను. ఫొటో & బయెడాటాతో ఈ చిరునామాలో సంప్రదించగలరు. లక్ష్మి TVS, రాజీవ్‌గాంధి X రోడ్, వినాయక్‌నగర్, నిజామాబాద్. Cell: 9949145708.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు 18 to 28 సం॥, సంపాదన: 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 76618 20432, 08462 - 237222.

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

Sri Sai Srinivasa Motors (TVS) షోరూం ఆర్మూర్‌నందు పనిచేయుటకు Salesmen, రిసెప్షనిస్ట్స్ (Lady), సర్వీస్ Advisors, వాటర్ వాషర్స్, Accountant (Tally) గలవారు కావలెను. ✆: 9666642224.

శ్రీ ధాత్రి చిట్‌ఫండ్ Pvt. Ltd. ఆర్యనగర్, నిజామాబాద్ బ్రాంచి నందు పనిచేయుటకు ABM (Asst. బిజినెస్ మేనేజర్) ఏజెంట్స్, ఆఫీస్ Assts. కావలెను. ఇంటర్వ్యూ తేది: 22/8/2017. ✆: 8466996374, 90004 25351.

Saraswathi Enterprises (ANIS09001-2015 Certified Company) Armoor. Required Office Assistants Male/ Female, ✆: 8186956376.

NZB శ్రీజ చిట్‌ఫండ్‌లో పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్‌బాయ్స్, ABM's, ఏజెంట్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. మంచివేతనం కలదు. ✆: 84669 98078.

ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, క్లీనర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత భోజనం, రూము సౌకర్యం కలదు. సం॥ ✆: 8555003433/ 9912291977.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు "లేడి రిసెప్షనిస్ట్" కావలెను. సం॥ : 10:00 am to 1:00 pm, కామారెడ్డి. Cont: 8099566666.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

బోధన్ నందు త్వరలో ప్రారంభమవుచున్న కనుకదుర్గ చిట్‌ఫడ్‌లో ఏజంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సిబ్బంది కావలెను. సెల్ : 9100082906, 9000117224.

DRIVERS

అర్హత కలిగిన స్కూల్ బస్సు నడుపుటకు డ్రైవర్ కావలెను. సంప్రదించండి. 9490815229, 9441585511.

To Book Your Classified Advertisements Please Call: ✆ 9959097634 8008709961

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గోవు విశ్వమాత

చిన్నాపూర్(మాక్లూర్ (గ్రామీణం), న్యూస్‌టుడే: గోమాత విశ్వమంతటికి తల్లివంటిదని కన్న తల్లి తరువాత గోమాతనే తల్లి అని సంత్‌శ్రీ ఆశారాంజీ ఓంకార్‌జీ అన్నారు. ఆదివారం యశోదా నందన్ గోశాల ఆధ్వర్యంలో గ్రామంలో యోగా, వైద్య శిబిరం, గీతా భాగవత సత్సంగం, వ్యసన విముక్తి శిబిరాలను నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ప్రపంచంలో ఏ జంతువు కూడా ఆక్సిజన్ తీసుకొని ఆక్సిజన్ వదలదని గోవు ఒక్కటే అలా చేయగలదని అన్నారు. చిన్నప్పటి నుంచే తల్లిని పూజించే సంస్కృతిని పిల్లలకు నేర్పించాలన్నారు. ఇప్పటి యువత వాలంటైన్స్‌డే, ఫ్రెండ్‌షిప్‌డేలు నిర్వహిస్తున్నారే తప్ప మాతృపూజ మాత్రం చేయడం లేదని భారతదేశంలో ఉన్న సంస్కృతిని మరచి పాశ్చాత్య సంస్కృతిని పట్టుకుని తమ బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఉదయం లేవగానే తల్లిదండ్రుల పాదాలకు నమస్కరిస్తే ఆ రోజంతా మంచే జరుగుతుందని, అదే విధంగా గోమాతను పూజించాలని అన్నారు. కార్యక్రమంలో మహేందర్‌బాబా పంత్ మల్లన్న, రాధ వల్లభజి, చిన్నాపూర్ సర్పంచి చెలిమెల ప్రమీల, గంగోనే సంతోష్, గంగోనే వినోద్, భిక్షపతి, వీడీసీ సభ్యులు మంథెన సాగర్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నాపూర్‌లో మాతృపూజ చేస్తున్న ఓంకార్‌జీ

శారదాదేవికి జాతీయ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న శారదాదేవి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం శివారులోని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శారదాదేవికి ఇటీవల జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం దక్కింది. దేశ రాజధానిలో ఇంటర్నేషనల్ బిజినెస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ ఎక్సలెన్స్ పురస్కారాన్ని ఆమెకు ప్రదానం చేశారు. వృద్ధులకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు.

సిద్ధిరామేశ్వరాలయంలో భక్తుల రద్దీ

భిక్కనూరు, న్యూస్‌టుడే: శ్రావణమాసం చివరి రోజు కావడంతో ప్రముఖ సిద్ధిరామేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయం నుంచే పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన మంచికట్ల ముత్తయ్య ఆధ్వర్యంలో స్వామివారికి బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు లెక్క చేయకుండా స్వామివారి దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీధర్, పౌండర్ ట్రస్టీ ప్రభులింగప్ప, అర్చకుల బృందం పాల్గొన్నారు.

స్వామివారికి బిల్వార్చన చేస్తున్న అర్చకులు →



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


పోచారం ప్రాజెక్టులో 1457 అడుగుల వరకు చేరిన నీరు

పోచారానికి పరవళ్లు

పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1464 ఎఫ్ఆర్ఎల్ ఉండగా.. ప్రస్తుతం 1457.25 ఎఫ్ఆర్ఎల్ స్థాయికి చేరుకొంది. ఇప్పటి వరకు ప్రాజెక్టులో 0.867 టీఎంసీల నీరు వచ్చింది. సోమవారం ఉదయం నాటికి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1.82 టీఎంసీతో కళకళలాడుతుందని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. గాంధారి, లింగంపేట, తాడ్వాయి అటవీ ప్రాంతాల నుంచి ఉదయం 15 వేల క్యూసెక్యుల వరద నీరు వచ్చింది. సాయంత్రం వరకు ఆరువేల క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టును 2.216 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మించారు. ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లో 10.500 ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తుంది. ఏ-జోన్‌లో 6600, బీ-జోన్‌లో 3900 ఎకరాలకు పోచారం ప్రధాన కాల్వ ద్వారా నీరు అందుతుంది.

- న్యూస్‌టుడే, ఎల్లారెడ్డి



చినుకు వరదైంది

(మొదటి పేజీ తరువాయి) జిల్లాలో 3.41 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో 79వేల ఎకరాల్లో వరి, 63 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 49 వేల ఎకరాల్లో పత్తి, 98వేల ఎకరాల్లో సోయా పంటలు సాగయ్యాయి. వర్షాలు లేక పైరు వాడిపోతోంది. ఈ దశలో భారీగా వర్షం రావడంతో పంటలకు జీవం వచ్చింది.

వాగులు ప్రవహిస్తున్నాయి

చిన్ననీటి వనరులకు ఇప్పుడిప్పుడే జలకళ వస్తోంది. వాగుల్లో నీరు ప్రవహిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని చెరువులు, కుంటలకు నీరు చేరుతోంది. సదాశివనగర్ మండలం అమర్లబండ చెరువు అలుగుపారుతోంది. కామారెడ్డి, రాజంపేట, తాడ్వాయి, ఎల్లారెడ్డి, లింగంపేట, గాంధారి, మద్నూర్, నిజాంసాగర్, నాగిరెడ్డిపేట తదితర మండలాల్లోని వాగులు ప్రవహిస్తున్నాయి.

ఇక్కడ ముంచెత్తింది (18.2 సెం.మీ) నిజాంసాగర్

ఇక్కడ స్వల్పంగా (4.9 సెం.మీ) బీబీపేట్

ఇక్కడ భారీగా (10-15 సెం.మీ) కామారెడ్డి, జుక్కల్, బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ, పిట్లం, గాంధారి, ఎల్లారెడ్డి, జుక్కల్, బిచ్కుంద

ఇక్కడ మధ్యస్తంగా (5 -10 సెం.మీ) మద్నూర్, పెద్దకొడప్‌గల్, లింగంపేట, సదాశివనగర్, తాడ్వాయి, రాజంపేట, రామారెడ్డి, మాచారెడ్డి, దోమకొండ, భిక్కనూరు

నీట మునిగిన పంటలు

జుక్కల్ నియోజకవర్గంలో పప్పుదినుసుల పంటలు నీటమునిగాయి. మద్నూర్, జుక్కల్, బిచ్కుంద మండలాల్లో పెసర నీట మునిగింది. పెసర కోసి మద్నూర్ మార్కెట్‌యార్డులో అరబోసిన వంద క్వింటాళ్లు తడిసిపోయింది. కామారెడ్డి, బీర్కూర్ తదితర మండలాల్లో వరి, మొక్కజొన్న, పత్తి చేలల్లో నీరు నిలిచింది.

రాకపోకలకు అంతరాయం

జుక్కల్ - మద్నూర్ మండలాల మధ్య వంతెన నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతుండగా రాకపోకల కోసం ప్రత్యామ్నాయంగా తాత్కాలికంగా పైపులతో రవాణామార్గాన్ని ఏర్పాటు చేశారు. వర్షానికి తాత్కాలిక రవాణా మార్గం కొట్టుకుపోయింది. దీంతో ఈ మార్గంలో కొంత వరకు రాకపోకలకు అంతరాయం కలిగింది.

అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రధాన శాఖల జిల్లా అధికారులు, ఆయా మండలాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాలనాధికారి సత్యనారాయణ ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ, సాగునీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా మండలాల తహసీల్దార్లు ఇతర అధికారులు, గ్రామరెవెన్యూ, పంచాయతీ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని సూచించారు.

గల్లంతైన వ్యక్తి ఆచూకీ దొరకలేదు

గాంధారి మండలం లొంకతండాకుచెందిన దేవిసింగ్(32) శనివారం సాయంత్రం గుజ్జల్‌వాగులో గల్లంతయ్యాడు. మండల కేంద్రం నుంచి తండాకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా నీటి ప్రవాహానికి వాగులో కొట్టుకుపోయాడు. వాహనం దొరికినప్పటికీ దేవిసింగ్ ఆచూకీ ఆదివారం సాయంత్రం వరకు లభించలేదు. జాతీయ విపత్తుల నివారణ బృందం సభ్యులు గాలింపు చేస్తున్నారు.







జుక్కల్ మండలంలో మృతిచెందిన కోళ్లు ★ తాడ్వాయి మండలం సంతాయిపేట వద్ద బీమేశ్వరా వాగు చెక్‌డ్యాం వద్ద వరద ఉద్ధృతిని పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ★ గల్లంతైన దేవిసింగ్ కోసం గుజ్జల్ డ్యామ్‌లో వెతుకున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది

ప్రైవేటు పాఠానికి కొరత

(మొదటి పేజీ తరువాయి) తగ్గట్టు ఉపాధ్యాయులు లేరు. విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలి. కానీ చాలా ప్రైవేటు పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల టెట్ పరీక్ష నిర్వహించడంతో ఉపాధ్యాయ శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులు ప్రైవేటు పాఠశాలల్లో ఉద్యోగాలను మానేసి శిక్షణకు వెళ్లారు. దీంతో చాలా ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఉపాధ్యాయులు లేరు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండే అవకాశాలున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగినంత మంది ఉపాధ్యాయులు ఉన్నారా? లేదా? అనేది అధికారులు ఏటా లెక్కలు వేస్తారు. ప్రైవేటు పాఠశాలల్లో అలాంటిదేమీ ఉండట్లేదు. ఎన్ని తరగతులకు ఎంత మంది ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనల ప్రైవేటు పాఠశాలల్లో అమలులో లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్యకు తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యాప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ప్రతీ 20 నుంచి 30 మంది విద్యార్థులు ఉండే తరగతికి కనీసం ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలి. ఆయా పాఠ్యాంశాలకు సంబంధించి నిపుణులు ఉండాలి. గణితం, సామాన్యశాస్త్రం వంటి వాటిల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉండట్లేదనే ఆరోపణ వినిపిస్తోంది.

సీసీఈ అమలు అంతంత మాత్రమే

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడంతో పాటు బట్టీ చదువులకు స్వస్తి పలకడానికి రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు సీసీఈ విధానంలో బోధించాలని నిర్దేశించింది. ఇందుకు అనుగుణంగా పాఠ్య పుస్తకాలను రూపకల్పన చేసింది. చాలా ప్రైవేటు పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు సీసీఈ విధానంపై అవగాహన లేకపోవడంతో పాత విధానంలోనే బోధిస్తూ బట్టీ చదువులనే ప్రోత్సహిస్తున్నారు.

ఇలా అమలు చేస్తే

ఇంజినీరింగ్ కళాశాలల్లో అధ్యాపకులకు సంబంధించిన సమాచారాన్ని సాంకేతిక విద్యాశాఖ సేకరిస్తోంది. ఆయా కళాశాలల్లో ఎంత మంది పనిచేస్తున్నారు? వారి వారి విద్యార్హతలు ఏమిటి? తదితర సమగ్ర సమాచారం సేకరించేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బృందం ఆకస్మికంగా తనిఖీలు చేస్తుంది. ఈ ప్రక్రియ ఏటా జరుగుతుండటంతో చాలా ప్రైవేటు కళాశాలల్లో విద్యాప్రమాణాలు గాడిన పడుతున్నాయి. డొల్ల కళాశాలలు మూతపడుతున్నాయి. ఇలాంటి విధానం ప్రైవేటు పాఠశాలలకు అమలు చేయాలని పలువురు విద్యారంగ నిపుణులు కోరుతున్నారు. తద్వారా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ప్రమాణాలు మెరుగుపడతాయని వారు పేర్కొంటున్నారు.

అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన

ప్రస్తుతం జిల్లాలో చాలా ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు కనీస విద్యా అర్హతలు లేకున్నా పాఠాలు బోధిస్తున్నారు. కనీసం డిగ్రీ కూడా ఉత్తీర్ణత సాధించని వారు చాలా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్నారు. దీన్ని బట్టి ఆయా ప్రైవేటు పాఠశాలల్లో విద్యాప్రమాణాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

నేడు డయల్ యువర్ సీపీ

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: డయల్ యువర్ సీపీ కార్యక్రమం సోమవారం కొనసాగుతుందని సీపీ కార్తికేయ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. కమిషనరేట్‌లోని ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీపీ సూచించారు.



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT





కందకుర్తి వద్ద గోదావరి పరిస్థితి






కందకుర్తి వద్ద అంతర్రాష్ట్ర వారధి వద్ద గోదారమ్మ





త్రివేణి సంగమం



అరచేతిలో సమస్త గ్రంథం



చరవాణిలోనే పుస్తకాలు, పత్రికలు ⇾ వాట్సాప్ వేదికగా విస్తరణ

⇾ ఖరీదైనవి సైతం అందుబాటులోకి


న్యూస్‌టుడే, నిజామాబాద్ విద్యావిభాగం

చరవాణి అంటే కేవలం అవతలి వ్యక్తితో మాట్లాడటం అనేది పాత మాట. కానీ రోజులు మారుతున్న కొద్ది సాంకేతికపరంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, యువత, పెద్దలు ఇలా ప్రతి వర్గానికి చెందిన వారు తమ అవసరాలకు అనుగుణమైన ఆధునిక చరవాణిలు కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా జియో ఉచిత డేటా వచ్చాక ప్రతిఒక్కరూ అంతర్జాలాన్ని వాడుతూ ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నారు. అందులో భాగంగానే పుస్తకాలు, పత్రికలు సైతం అందుబాటులోకి వచ్చాయి.

ఒకప్పుడు వ్యాపకమంటే అభిరుచికి తగ్గ పుస్తకాలు, పత్రికలు చదువుకోవడం. టీవీలు, చరవాణిలు వచ్చాక చదవడమనేది బాగా తగ్గిపోయింది. మళ్లీ ఇప్పుడు అదే చరవాణి ద్వారానే పుస్తక పఠనం ముఖ్యంగా యువతలో చాలా పెరుగుతోంది. ఇందుకు ప్రధాన సాధనంగా ఉపయోగపడుతుంది సామాజిక మాధ్యమం వాట్సాప్. ఈ యాప్‌లో పీడీఎఫ్ (పోర్టబుల్ డాక్యుమెంట్ ఫైల్)లు పంపించుకునే సౌలభ్యం వచ్చాక చరవాణి ఒక గ్రంథాలయంగా మారిపోయింది. ఆసక్తికి తగట్టుగా తెలుగు, ఆంగ్ల, హిందీ పత్రికలు, అంతర్జాతీయ మ్యాగజైన్లు, విద్య, ఆధ్యాత్మిక, నవలా పుస్తకాలు అందుబాటులోకి వస్తున్నాయి. వందల రూపాయల విలువ గల పత్రికలు, పుస్తకాలు ఉచితంగా చిన్న ఫైల్‌లో ఎలా పొందుతున్నారు, వాటి వల్ల ఎలా లబ్ధి పొందుతున్నారో తెలుసుకుందాం.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

వాట్సాప్‌లో గ్రూపులో అంతార్జతీయ మ్యాగజైన్‌లు ⟶



ప్రతి వర్గానికి అందుబాటులో...

ప్రస్తుతం పీడీఎఫ్ రూపంలో వేల సంఖ్యలో పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. చిన్న పిల్లలకు మొదలుకొని విద్యార్థులు, మహిళలు, వృద్ధుల వరకు తమకు కావల్సిన పుస్తకాలను చరవాణిలో పొందుపర్చుకుంటున్నారు. ముఖ్యంగా పత్రికలు, ఆధ్యాత్మిక, పోటీ పరీక్షలు, పాఠ్యాంశాలు, ఉన్నత విద్య, నవలలు, కథలు, చిన్న పిల్లలకు కావలసిన పద్యాలు, కార్టూన్ బొమ్మలు ఇలా చెప్పుకొంటే పోతే ప్రతి పుస్తకాన్ని పొందుపరుస్తున్నారు. ప్రతి దానికి ఒక గ్రూపు తయారు చేసుకుని వాటిల్లో ఆయా పుస్తకాలు ఒకరికొకరు పంపుకొంటున్నారు. పుస్తకాలు కొనుగోలు చేసి భద్రపరచడం, పాడుకాకుండా జాగ్రత్తపడటం కంటే చరవాణిలో తమ వెంటే ఉంచుకోవడాన్నే ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు.

ఖర్చు ఆదా.. నిర్వహణ సులువు

పుస్తకమంటేనే కనీసం 50 పేజీలైనా ఉంటుంది. ఆయా అంశాలను బట్టి వందల పేజీలు సైతం ఉండొచ్చు. ఇక ఉన్నత విద్యను అభ్యసించే వారి పుస్తకాలు మాటల్లో చెప్పలేం. కనీసం అరకిలో బరువు ఉంటాయి. పోటీ పరీక్షార్థులు ఎక్కడ ఏ సమాచారం దొరికినా ప్రింట్ తీసి దాచుకుంటారు. వాటిని కొనాలంటే వేల రూపాయలు కావాలి. ఎక్కడికైనా తీసుకెళ్లాలన్నా ఇబ్బందులు తప్పవు. వాట్సాప్‌లో పీడీఎఫ్ సౌకర్యం వచ్చాక ఈ బాధలన్నీ తీరాయి. చిన్న సైజులో ఎన్ని పుస్తకాలైనా దాచుకునే సౌలభ్యం ఏర్పడింది. అలాగే వేల రూపాయల విలువ చేసే పుస్తకాలు ఉచితంగా లభిస్తున్నాయి. ఉదాహరణకు ఎన్‌సీఈఆర్‌టీ అన్ని తరగతుల పుస్తకాలు కొనాలంటే దాదాపు రూ.10 వేలు అవుతాయి. జిరాక్స్ తీసినా అందులో సగం ఖర్చు అవుతుంది. వాట్సాప్‌లో ఈ పుస్తకాలన్నీ ఉచితంగా లభిస్తున్నాయి.

ఎలా చేస్తున్నారు : వార్తా పత్రికలు దాదాపు అన్నీ వారి వెబ్‌సైట్లలో ఒక్కో పేజీనీ పీడీఎఫ్ డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం ఉంచాయి. ఇలా తీసుకున్న వాటన్నింటిని ఒక పత్రికగా కలిపేందుకు రకరకాల సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులో ఉన్నాయి. 'మెర్జ్ ఫైల్' అని గూగుల్‌లో టైప్ చేస్తే చాలు ఇవి దొరుకుతున్నాయి. ఇక పుస్తకాల విషయానికొస్తే కొన్నింటిని రచయితలే పీడీఎఫ్ ఉంచుతున్నారు. పాతవైతే ఒక్కో పేజీని స్క్యాన్ చేసి తరువాత అన్నింటిని కలిపి పీడీఎఫ్‌గా మారుస్తున్నారు. ఇలా ఒకరిద్దరు కష్టపడి చేసిన తరువాత వాట్సాప్‌లో ఉంచుతున్నారు. అందులో ఒకరి నుంచి ఒకరికి వెళ్లిపోతూ విశ్వవ్యాప్తం అవుతున్నాయి.


ఉదయాన్నే దాదాపు 40 పత్రికలు



నిద్ర లేవగానే ఇంటి గుమ్మం దగ్గర ఉన్న పత్రికను తెచ్చుకోవడం చాలామంది పని. ఇప్పటి యువత మాత్రం వాట్సాప్ తెరుస్తున్నారు. పత్రికల గ్రూపులో కావల్సిన వాటిని డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఒకట్రెండు కాదు దాదాపు దేశంలో ప్రముఖ వార్తా పత్రికలన్నీ అందుబాటులో ఉంటున్నాయి. నగరాల్లో మాత్రమే లభించే వాటిని సైతం ఉంచుతున్నారు. దీనివల్ల యువత పత్రికలు చదవడం అలవాటు చేసుకుంటూ ఎన్నో విషయాలుతెలుసుకుంటున్నారు.


⮤ ఒక గ్రూపులో వచ్చిన పత్రికలు

ముందు నుంచి ఉన్నా...



అంతర్జాలంలో ఎప్పటి నుంచో పుస్తకాలు పీడీఎఫ్ రూపంలో ఉన్నాయి. కానీ పరిమితంగా ఉండేవి. వాటిని సైతం కొద్ది మంది మాత్రమే ఉపయోగించుకునేవారు. వాట్సాప్ సైతం ఎప్పటి నుంచో ఉంది. కానీ అందులో డాక్యుమెంట్‌లు పంపుకోవడం అనేది కొన్ని నెలల క్రితమే చేర్చారు. ఈ వెసులుబాటు సమాచార ప్రవాహానికి తెర లేపింది. పోటీ పరీక్షార్థుల నుంచి మొదలైన ఈ విధానం క్రమంగా అన్ని వర్గాలకు చేరింది.

తెలుగు నవలలు కోకొల్లలు



1980ల నుంచి ప్రాచుర్యం పొందిన తెలుగు నవలలన్నీ దాదాపు ఇప్పుడు పీడీఎఫ్‌లో అందుబాటులో ఉన్నాయి. మధుబాబు డిటెక్టివ్ మొదలు మల్లాది కృష్ణమూర్తి, యర్రంసాయి, యండమూరి, వేంపల్లి నిరంజన్‌రెడ్డి, శ్యాంబాబు, సూర్యదేవర రామ్మోహన్ రావు, పానుగంటి, ఎన్ఆర్ నంది, మైనంపాటి భాస్కర్, ముదిగొండ శివప్రసాద్, మేర్లపాక మురళి, జీవీ అమరేశ్వరావు, డాక్టర్ సమరం, చందు సోంబాబు, చల్లా సుబ్రహ్మణ్యం, చలం, శ్రీశ్రీ, ఆనందరామం, బొల్లిముంత నాగేశ్వరరావు, బాపురమణ, బలభద్రపాత్రుని రమణి, అక్కిపెద్ది ఇలా దాదాపు అందరి రచనలు దొరుకుతున్నాయి. ఇవన్నీ ఉంచాలంటే దాదాపు ఒక గది కావాలి. కానీ ప్రస్తుతం అరచేతిలోని చరవాణిలో ఇమిడిపోయాయి. ఎక్కడ ఉన్నా ఏది చదవాలనుకున్నా క్షణాల్లో అందుబాటులో ఉంటుంది.

అన్నీ పీడీఎఫ్ రూపంలోనే



నేను చెన్నై ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేశాను. ప్రస్తుతం నిజామాబాద్‌లో ఉంటూనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి సన్నద్ధమవుతున్నాను. నాకు కావలసిన పుస్తకాలు ఇక్కడ దొరకడం కష్టం. దీంతో అవసరమయ్యే పుస్తకాన్ని పీడీఎఫ్ డౌన్‌లోడ్ చేసుకుని చదువుతున్నాను. దీని వల్ల చాలా ఖర్చు ఆదా అవుతోంది. ఎక్కడికో వెళ్లి వెతకాల్సిన పనిలేకుండా సమయమూ ఆదా అవుతుంది. నా చరవాణిలో దాదాపు 2 జీబీ డేటాలో వందల పుస్తకాలు పొందుపర్చుకున్నా. **- హర్ష వర్ధన్, గాయత్రినగర్, నిజామాబాద్**

సాంకేతికతను వాడుకుంటే తప్పు లేదు



సాంకేతికతను వాడుకొని పుస్తకాలను చరవాణిలో పొందుపర్చుకుంటే నష్టమేమీ ఉండదు. ఇటీవల కలెక్టర్ యోగితారాణా పదో తరగతిలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. అందులో 300 పుస్తకాలు నిక్షిప్తం చేశారు. మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాలే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. **- ఘనంపురం దేవేందర్, రచయిత**

పెద్దరికానికి ఒంటరితనం

నేడు వయో వృద్ధుల దినోత్సవం

న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

పెద్దరికం ఒంటరితనంతో వేదనకు గురవుతోంది. అది వారి అనుభవజ్ఞానాన్ని మరుగున పడేస్తోంది. వ్యయప్రయాసాల కోర్చి నిర్మించుకున్న కుటుంబమే యాంత్రిక జీవనంలో చిన్నబోతోంది. మలివయసులో చేయూతనిస్తారని ఆశించిన పెద్దలు దిక్కులు చూడాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. శేష జీవితాన్ని భారంగా వెల్లదీస్తున్నారు. నగరాలకే పరిమితమైన ఈ సమస్య క్రమంగా పల్లెలు, పట్టణాలకూ విస్తరిస్తోంది. నిజామాబాద్ జిల్లాను సైతం వేధిస్తోంది. పెరుగుతున్న అవసరాల నేపథ్యం.. పల్లెల్లో సహకరించని వ్యవసాయం.. నగరాలకు పెరుగుతున్న వలసలతో వృద్ధాప్యం మీద పడిన వారు గ్రామాల్లోనే బస చేస్తున్నారు. కొందరు పిల్లలతోపాటే పయనమవుతున్నారు. జిల్లాలో ఇప్పటికే ఆరుకు పైగా వృద్ధాశ్రమాలు నడుస్తుండగా ఏటా కొత్తవి వెలుస్తుండటం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.



కాలక్షేపం కోసం క్యారంబోర్డు ఆడుతున్న వృద్ధులు

ఒంటరిగా 81 శాతం...

వృద్ధాప్యంలో పిల్లలు దూరమై ఒంటరిగా బాధపడుతున్న వారిలో 81 శాతం మంది ఉంటున్నారని ఇటీవల ఒక సర్వే వెల్లడించింది. యవ్వనంలో ఉండగా పిల్లల కోసం కష్టపడి వారిని విదేశాలకు పంపిస్తున్నారు. వారు అక్కడే స్థిరపడుతుండటంతో ఇక్కడ తల్లిదండ్రులకు చేతికి చెంబుడు నీళ్లు ఇచ్చే వారు కరవవుతున్నారు. ఆరోగ్యం సహకరించినంత కాలం తమ పనులు చేసుకోగలుగుతున్నా చేతకాని పరిస్థితుల్లో చుట్టుపక్కల బంధువులపై ఆధారపడాల్సి వస్తోంది. ముఖ్యంగా మధ్యతరగతి, దిగువ కుటుంబాల్లో జీవనోపాధి కోసం దేశాలు, నగరాలు పట్టుకుని తిరగాల్సి రావడంతో వృద్ధులు ఒంటరవుతున్నారు.

బోధన్‌లో సంఘంగా సేవలు


ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉన్న చోటే సౌకర్యంగా జీవించడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో మంచి అవకాశాలు, మెరుగైన జీవనం కోసం పిల్లలు దూరంగా వెళ్లక తప్పదు. ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉన్న వయో వృద్ధులు కొందరు తమ జీవితాన్ని అనువుగా మార్చుకుంటున్నారు. అందుకు బోధన్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఘం చక్కటి ఉదాహరణ. వారి సమస్యలు వారే పరిష్కరించుకోవాలని భావించి సంఘంగా ఏర్పడ్డారు. ఏళ్లపాటు కార్యాలయాల విధులు నిర్వర్తించిన వారు తమ పరిధిలోని సమస్యలు పరిష్కరించడంలో నిమగ్నమవుతున్నారు. అందుకు ఏకంగా భవనాన్ని నిర్మించుకున్నారు. అక్కడ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించడం, వారికి కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి సేవలందిస్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉండే వారికి కాలక్షేపం కోసం క్యారంబోర్డు, టీవీ సదుపాయాలు, చర్చా వేదికలు ఏర్పాటు చేశారు. నిరాదరణకు గురైన వారికి 2007 చట్టాన్ని అనుసరించి ఫోరం ద్వారా న్యాయ సహాయం అందించడానికి సైతం సిద్ధమని ప్రకటిస్తున్నారు.

ఏదోక పనిలో నిమగ్నమవ్వాలి

- విఠల్‌రావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు



మలి వయసులో ఒంటరిగా ఉండాల్సి వస్తే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. కాలక్షేపం కోసం ఏదో ఒక నచ్చిన పనిని ఎంపిక చేసుకుంటే ఒంటరితనమనే ధ్యాస దూరమవుతుంది. సమాజంతో కలిసిపోతే మానసికంగా సంతృప్తికరంగా ఉంటుంది. అదే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆలోచించడం వల్ల ఏమీ ప్రయోజనం ఉండదు.




జిల్లాలో వృద్ధులకు వివిధ అంశాల్లో వేధింపులు ఇలా...

■ 53% ■ 14% ■ 19% ■ 81% ■ 13%

అనుభవజ్ఞానాన్ని పంచిపెట్టాలి

- భూమయ్య, విశ్రాంత ఆడిటర్



ఉద్యోగం, వ్యవసాయం ఇలా ఏ రంగంలోనైనా ప్రతి వ్యక్తికి ఏదో ఒక అంశంలో అనుభవం ఉంటుంది. జీవితంలో సాధించిన అనుభవజ్ఞానాన్ని ఇతరులకు పంచడానికి మలి వయసులో ప్రాధాన్యమివ్వాలి. బోధన వృత్తిలో ఉండి ఉంటే వసతిగృహాలు, పాఠశాలలకు వెళ్లి బోధించాలి. ఆర్థిక సాయం చేస్తేనే సామాజిక సేవ కాదు, మన జ్ఞానాన్ని ఇతరులకు ఉపయోగపడేలా వినియోగించినా సేవే అవుతుంది. ఇది ఒంటరితనాన్ని సైతం దూరం చేస్తుంది.

2,50,743 ఉభయ జిల్లాలో 60 ఏళ్ల వయస్సు పైబడిన వారి జనాభా

15,000 నిజామాబాద్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఖ్య

గల్ఫ్ బాధితుల బాంధవుడు

న్యూస్‌టుడే, జక్రాన్‌పల్లి

గల్ఫ్ బాధితులకు ఆయన నిజంగా బాంధవుడే. తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అసోసియేషన్ అధికార ప్రతినిధిగా గల్ఫ్ బాధితల సాధకబాధకాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి అండగా నిలుస్తున్నారు. ఆయన కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం రోజున పురస్కారంతో సత్కరించింది. ఆయనే జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్ గ్రామానికి చెందిన పాట్కురి బసంత్‌రెడ్డి.



మనోహరాబాద్ గ్రామానికి చెందిన పాట్కురి బసంత్‌రెడ్డిది వ్యవసాయ కుటుంబం. వ్యవసాయం గిట్టుబాటు కాక 1990లో జీవనోపాధి కోసం గల్ఫ్ బాటపట్టారు. ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేసిన ఆయన దుబాయ్‌లో భవన నిర్మాణ పనుల కోసం వెళ్లి అక్కడ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఏజెంట్ల మాటలు నమ్మి ఎందరో గల్ఫ్‌బాట పట్టి అక్కడ పని దొరక్క మోసపోవడాన్ని చూశారు. దేశం కాని దేశానికి అప్పులు చేసి వచ్చి కుటుంబం కోసం ఒక్కో పైసా కూడబెట్టడం ఆయన్ను కలిచివేసింది. 1996 ప్రాంతంలో గల్ఫ్‌లో భవన కార్మికుడిగా పనిచేస్తూనే వారికి న్యాయం చేయాలని భావించారు.

సమాచారం సేకరించి..


ఈ మేరకు ముందుగా గల్ఫ్ దేశాల్లో వివిధ కంపెనీల్లో కష్టాలు పడుతున్న భారతీయుల సమాచారం సేకరించారు. ఆయా కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి కూలీలకు పనిభారం తగ్గించే ప్రయత్నం చేశారు. గల్ఫ్‌లో వివిధ కారణాలతో చనిపోయిన వారి మృతదేహాలను అక్కడి వారి సహకారంతో స్వగ్రామాలకు పంపించారు. గల్ఫ్‌లో పనిచేస్తున్న వారి నుంచి ఒక్క రోజు వేతనం చందా రూపంలో జమ చేసి మృతుల కుటుంబాలకు అందించారు.

అధికార ప్రతినిధిగా...

గల్ఫ్ తెలంగాణ సంక్షేమ సంఘం స్వచ్ఛంద సంస్థను ఎలిశెట్టి శ్రీనివాస్‌శర్మ స్థాపించారు. ప్రస్తుతం దానికి అధ్యక్షుడిగా జువ్వాడ శ్రీనివాస్‌రావు ఉన్నారు. గల్ఫ్‌లో తెలుగువారు ముఖ్యంగా తెలంగాణ వారి కోసం బసంత్‌రెడ్డి కృషిని చూసి సంక్షేమ సంఘం తెలంగాణ గల్ఫ్ అసోసియేషన్ అధికార ప్రతినిధిగా నియమించారు. గల్ఫ్‌లో చనిపోయిన వారి మృతదేహాలు తీసుకురావడానికి జిల్లాపాలనాధికారి సంతకంతో పాటు సంబంధిత పోలీసుస్టేషన్ నుంచి నిరభ్యంతర పత్రాలతోపాటు చాలా తతంగం ఉంటుంది. పేద కుటుంబాల వారు ఇదంతా ఎలా చేయాలో తెలీక అనేక ఇబ్బందులు పడేవారు. సంఘం ప్రతినిధిగా అలాంటి వారికి అండగా ఉండి మృతదేహాలను వారి కుటుంబాలకు చేర్చుతున్నారు.

ఇరాక్ నుంచి 32 మందిని విడిపించి

ఇరాక్ సమీపంలో ఉన్న ఎర్విన్ పట్టణంలో పని చేసేందుకని చెప్పి ఒక ఏజెంట్ మోసం చేసి రాష్ట్రానికి చెందిన 32 మందిని సందర్శక విసాతో పంపారు. వీరందరూ దుబాయ్ మీదుగా ఇరాక్‌కు బయలుదేరారు. వారికిచ్చిన విసా గడువు కేవలం పక్షం రోజులు మాత్రమే. అక్కడికి వెళ్లాక కంపెనీ వీసా ఇస్తుందని, రూ.లక్షలు వేతనం ఉంటుందని ఏజెంట్ చెప్పడంతో వచ్చిన వారు ఇరాక్‌లోనే చిక్కుకుని దయనీయ పరిస్థితి గడిపారు. పని లేక.. తిండి లేక.. రోడ్డు మీద చెత్తకాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు సేకరించి వాటిని విక్రయించి కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. చివరకు సందర్శక విసా గడువు ముగిసినా ఉన్నారని తెలుసుకుని అక్కడి ప్రభుత్వం వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టింది. వారిలో మాటేటి కుమరయ్య అనే వ్యక్తి చరవాణిలో బసంత్‌రెడ్డికి పరిస్థితిని వివరించారు. స్పందించిన ఆయన సమస్యను తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతో విదేశాంగశాఖతో మాట్లాడించి బాధితులను స్వదేశానికి రప్పించడానికి ప్రయత్నించారు. ప్రయత్నాలు ఫలించి మూడు నెలల తరువాత వారు స్వగ్రామానికి చేరారు. తెలంగాణ గల్ఫ్ అసోసియేషన్ అధికార ప్రతినిధిగా ఆయన చేసిన ఈ ప్రయత్నానికే ప్రభుత్వం పురస్కారంతో సత్కరించింది.



సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న బసంత్‌రెడ్డి

సేవలందించడమే ముందున్న లక్ష్యం


గల్ఫ్ దేశాల్లో తెలంగాణ వారు రెండు దశాబ్దాలుగా పడుతున్న గోస ఇంకా కొనసాగుతోంది. బతుకుదెరువు కోసం పల్లెల నుంచి గల్ఫ్ బాట పడుతున్న వారి సంఖ్య అధికంగా ఉంది. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారికి భరోసా ఇచ్చి సాయం చేయడమే నా ముందున్న లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. **- బసంత్‌రెడ్డి, తెలంగాణ గల్ఫ్ అసోసియేషన్ అధికార ప్రతినిధి**

గోదావరిలో జల ప్రవాహం


జిల్లా సరిహద్దులో నదిలో నీటి ప్రవాహం

నిజామాబాద్ జిల్లా తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దున మంజీరనది జలకళను సంతరించుకుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బోధన్ మండలం సరిహద్దు గ్రామం సాలూర వద్ద మంజీర నీరు దిగువకు పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదనీరు దిగువున గోదావరిలోకి చేరి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వెళ్తుంది. నిన్నటి వరకు ఇసుకతో కన్పించిన నదిలో జలకళ సంతరించుకుంది. ఈ ఏడాది ఇంతగా వరదనీరు రావడం ఇదే ప్రథమం. వరదతో నది పరివాహక ప్రాంతాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నది చుట్టు పక్కనున్న బోరు బావుల్లో జలమట్టం పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

– న్యూస్‌టుడే, బోధన్ గ్రామీణం




ఉద్ధృతంగా పారుతున్న పాల్వంచ వాగు


కామారెడ్డి మండలం ఉగ్రవాయి శివారులో..


ఎల్లారెడ్డి మండలం మెంగారం అడవిలో...


చెరువును తలపిస్తున్న బాన్సువాడ కళాశాల మైదానం

దోమలేడ్గి-కొల్లూర్ వాగు



బాన్సువాడ శివారులోని మంజీర పరవళ్లు

పొంగిపొర్లిన వాగులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. శనివారం వరద ఉద్ధృతికి కొన్నిచోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌లో రికార్డు స్థాయిలో 18.2 సెం.మీ.లు వర్షం కురియగా, నిజామాబాద్ రెంజల్ మండలంలో 19 సెం.మీ.ల వర్షం కురిసింది. రెంజల్ మండలం నీలా వాగు, మాచారెడ్డి మండలం పాల్వంచ వాగు, కామరెడ్డి వాగు, పిట్లం మండలం కాకివాగు, నిజాంసాగర్ మండలం నల్లవాగు ఉద్ధృతంగా పారాయి.

– న్యూస్‌టుడే బృందం


బిచ్కుందలో నీట మునిగిన పంటలు


బిచ్కుంద మిషన్‌కల్లాలి రోడ్డుపై పారుతున్న వరద నీరు


జిల్లాకేంద్రంలో సిరిసిల్లరోడ్డులో వరదనీటి కష్టాలు


సదాశివనగర్ మండలం అమర్లబండ చెరువు అలుగుపై నుంచి పారుతున్న వరద నీరు


గోజెగావ్ వద్ద వరద నీటితో ప్రవహిస్తోన్న లెండి వాగు


ఉప్పొంగి ప్రవహిస్తున్న ఆరేపల్లి వాగు


కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒక సెల్లార్‌లో వరద నీరు


ఎల్లారెడ్డిలోని తిమ్మారెడ్డి వంతెనపై నుంచి పారుతున్న నీరు


ఎల్లారెడ్డి శివారులో తెగిపడిన విద్యుత్తు తీగలు


Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


బాన్సువాడ శివారులోని మంజీరనదిలో ప్రవహిస్తున్న నీరు

మంజీర జల..జల

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మంజీరలోకి వరదనీరొచ్చి చేరుతోంది. సింగీతం, కళ్యాణి, నల్లవాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో ఎనిమిదివేల క్యూసెక్కుల నీరు మంజీరాలోకి వెళుతోంది. మంజీర కామారెడ్డి జిల్లాలో నాగిరెడ్డిపేట మండలం గోలిలింగాల, మాల్తుమ్మెద వద్ద ప్రవేశిస్తోంది. మంజీరపైనే నిజాంసాగర్ జలాశయాన్ని నిర్మించారు..నిజాంసాగర్, బాన్సువాడ, బీర్కూరు నిజామాబాద్ మండలంలోని కోటగిరి, బోధన్ మండలాల మీదుగా ప్రవహించి రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద గోదావరిలో కలుస్తోంది.


– న్యూస్‌టుడే, బాన్సువాడ పట్టణం



సల్లంగా సూడు బసవన్న

- నేడు పొలాల అమావాస్య
- వినూత్నంగా పెళ్లివేడుక

మద్నూర్, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులకు అండగా నిలిచే ఎద్దులను పూజించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రావణ మాసం అమావాస్య రోజున రైతులు బసవన్నల పండగను ఘనంగా జరుపుకొంటారు. దీనినే పొలాల అమావాస్య అని, వృషభోత్సమని, ఎడ్లపొలాల పండగ అని కూడ అంటారు. పండగ సందర్భంగా బసవన్నలను రంగు రంగుల దుస్తులు, రాఖీలతో అందంగా అలంకరిస్తారు. పూజలు చేసి డప్పు వాయిద్యాల మధ్య గ్రామాల్లో ఊరేగిస్తారు. సంప్రదాయాన్ని ప్రతిబింపజేసే ఈ పొలాల అమావాస్య సోమవారం రైతులు ఘనంగా నిర్వహించుకోనున్నారు. ఈ పండగపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..




అలంకరించిన ఎద్దులతో రైతులు

సంప్రదాయం

జిల్లా కేంద్రానికి దూరంలో మహారాష్ట్ర సరిహద్దు మండలమైన మద్నూర్‌లో ఈ పండగను రైతులు ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. పక్క రాష్టమైన మహారాష్ట్రలో సైతం అక్కడి రైతులు ఈ పండగను సంప్రదాయంగా నిర్వహిస్తారు. పొలంలో అండగా నడిచే ఎద్దులకు కృతజ్ఞతగా, పాడి పంటలు పుష్కలంగా పండాలని రైతులు బసవన్నలను (ఎద్దులు) పూజిస్తారు.

ఉత్సవం

పొలాల అమావాస్య రోజున ఉదయం ఎద్దులను చెరువుల వద్దకు తీసుకుని వెళ్లి శుభ్రంగా కడిగి ఇంటికి తెచ్చి పటిక బెల్లం, కారింగ్, చెరకు బెల్లం ఇతర వనమూలికలతో తయారు చేసిన పానకాన్ని తాగిస్తారు. ఉదయం పూట కొత్త చాటలో ఉప్పును తీసుకొచ్చి ఎద్దుల నాలుకలకు రాస్తారు. పండగ రోజు ఎద్దులకు ఆట విడుపుగా వాటితో ఎలాంటి పనులు చేయించారు. వెదురు బద్దలు, రంగు రంగుల కాగితాలు, ప్లాస్టిక్ పువ్వులు ఇతర అలంకరణ సామగ్రి ఉపయోగించి ప్రత్యేకంగా తయారు చేసిన బాసింగాలను (బాసికం) ఎద్దులకు కడతారు. సిల్కు బట్టలను ఉపయోగించి ప్రత్యేకంగా తయారు చేసిన కచ్చడాలను (ఎద్దులపై కప్పడానికి ఉపయోగించే వస్త్ర విశేషం) ఎద్దులపై కప్పుతారు. ఎద్దుల మెడలో గంటలు, గజ్జెల మువ్వలు కడతారు. కొమ్ములకు రంగులు వేస్తారు. ఎద్దులు నడుస్తున్నప్పుడు లయబద్ధంగా శబ్దం రావడానికి ఎద్దుల కాళ్లకు గళ్లుమనే గజ్జెలు కడతారు. సాయంత్రం అలంకరించిన ఎద్దులన్నింటిని రైతులు ఒక మైదానంలోకి తీసుకువస్తారు. అక్కడి నుంచి డప్పు వాయిద్యాలతో గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు.

రైతు కుటుంబంలో సంబరం

రైతులు, యువకులు ఎద్దుల ముందు డప్పువాయిద్యాలకు అనుగుణంగా నాట్యం చేస్తారు. ఈలలు వేస్తు కేరింతలతో సంతోషంగా ఉంటారు. గ్రామంలో ప్రధానంగా ఉండే హనుమాన్ ఆలయం చుట్టూ అలంకరించిన ఎద్దులను ఒకరి తరువాత ఒకరు తిప్పుతారు. మందిర సమీపంలో మామిడి ఆకులతో కట్టిన తోరణాలను ఆనవాయితీ ప్రకారం గ్రామానికి చెందిన పాటిల్ కర్రతో కొట్టి తెంపివేస్తారు. అనంతరం ఎవరి ఇంటికి వారు వెళ్లిపోతారు.


ఎద్దుకు పూజలు చేస్తున్న రైతు కుటుంబ సభ్యులు

ఎద్దుకు ఆవుకు పెళ్లి

ఇంటి వద్ద ఎడ్లకు ఆవును జతచేసి పూజారి వేదమంత్రాలతో పెళ్లి చేసి పూజ నిర్వహిస్తారు. ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటలను నైవేద్యంగా పెడతారు. రైతు కుటుంబ సభ్యులందరు భక్తి శ్రద్ధలతో ఎద్దు, ఆవును పూజిస్తారు. వ్యవసాయ రంగానికి జీవగర్ర అయినా ఎద్దులను ప్రత్యక్ష దైవంగా భావించి కొలుస్తారు. ఇలా బసవన్నలను పూజించడం వల్ల పంటలు పుష్కలంగా పండుతాయని ఇక్కడి రైతులు విశ్వసిస్తారు. ఎద్దుల పెళ్లి అయ్యేంత వరకు రైతులు ఉపవాసం ఉంటారు. ఎద్దులకు అలంకరించేందుకు మద్నూర్ మార్కెట్‌లో మహారాష్ట్ర నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన రాఖీలు, రంగు రంగలు తాళ్లు, ప్లాస్టిక్ పువ్వులు, వాటిపై కప్పే దుస్తువులు విక్రయిస్తున్నారు.


ఎద్దులను హనుమాన్ మందిరం చుట్టూ తిప్పుతున్న రైతులు


ఎద్దులకు ఉపయోగించే రంగు రంగల రాఖీలను కొనుగోలు చేస్తున్న రైతులు

జిల్లాకేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి

కామారెడ్డి, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం జిల్లాకేంద్రంలోని నిజాంసాగర్‌చౌరస్తాలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, సీడీసీ మాజీ ఛైర్మన్ కారంగుల అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మ దామోదర్‌రెడ్డి, మోహన్, నాయకులు భీంరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, వైద్య కిషన్, శ్రీను, చింతల శ్రీను పాల్గొన్నారు.


జిల్లాకేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


మాట్లాడుతున్న జై చిరంజీవ యువత ప్రతినిధులు

22న మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సినీ నటుడు చిరంజీవి జన్మదినం సందర్భంగా ఈ నెల 22న జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో కామారెడ్డిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. స్థానిక జిల్లాకేంద్ర ఆస్పత్రిలో కార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి సత్యనారాయణ హాజరవుతారన్నారు. చిరంజీవి అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు కేశిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రతినిధులు నర్సాగౌడ్, పాండు, శంకర్, రఘుపతిస్వామి, సాయి, ఈశ్వర్, రామకృష్ణ, హన్మాండ్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్ణ సినిమాను వీక్షించిన విద్యార్థులు

కామారెడ్డి, న్యూస్‌టుడే: ఎవరెస్టు శిఖరం అధిరోహించిన పూర్ణ సినిమాను ఆదివారం జిల్లాకేంద్రంలోని ఒక థియేటర్‌లో విద్యార్థులు వీక్షించారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు ఈ సినిమాను ప్రదర్శిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా పాలనాధికారి సత్యనారాయణ, అధికారులు అంజయ్య, గంగాధర్, కేశవులు, శంకరయ్య తదితరులు కూడా విద్యార్థులతో కలిసి వీక్షించారు.


వీక్షిస్తున్న జిల్లా పాలనాధికారి, విద్యార్థులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతిభ

TENTH English

PREPOSITIONS

It goes without saying that language is the dress of thought. As such, we express our feelings and thoughts through words. The words we use in a sentence need to be precise, accurate and forceful. So to say, prepositions are such forceful, nay powerful words which govern the entire sentence. Therefore, a thorough practice of using correct prepositions is needed for the learner.

Nithin is fond *of* eating..

A Preposition is a word such as in, on, at or beside that is used before a noun or a noun phrase or a pronoun to show a link with another word or phrase.

★ Study the prepositions under lined in the following sentences:

1. Vaccination protects us <u>from</u> many diseases.
2. A man is known <u>by</u> the company he keeps.
3. Foundation of a house lies <u>below</u> the ground level.
4. Srinidhi has no appetite <u>for</u> sweets.

The words from, by, below and for are prepositions.

Kinds Of Prepositions

Prepositions have different functions: to indicate time, place, movement, direction, means, manner, purpose, source, concession, etc.

Examples: 1. The train arrived <u>on</u> time. (Time)
2. I met Sahithi <u>at</u> the theatre. (Place)
3. Shirisha went to the market <u>for</u> fruits. (Purpose)
4. Rishita drove <u>along</u> the main road in a hurry. (Direction)

A. Simple Prepositions: in ★ on ★ at ★ to ★ for ★ from ★ of ★ off out ★ by ★ till ★ with ★ through, etc.

Study the following sentences and observe the prepositions used in each sentence and note the function of the prepositions given in the brackets.

1. Vaishnavi waited for the doctor <u>till</u> he returned. (Time)
2. Naveen left Boath <u>for</u> Dubai. (Place)
3. <u>Inspite of</u> the hurdles, Kavya succeeded in her efforts. (Concession)

B. Compound Prepositions

about ★ above ★ across ★ along ★ amidst ★ among ★ around ★ before ★ behind ★ below ★ beneath ★ beside ★ between ★ beyond ★ inside ★ out side ★ within ★ with out

Examples: 1. A narrow path ran in <u>between</u> the two houses.
2. The moon moves <u>around</u> the Earth.
3. <u>Inside</u> the box was a diamond studded watch.
4. I cannot allow the work to continue <u>beyond</u> the end of December.

Exercise - 1

✪ *Fill in the blanks with suitable Simple Prepositions.*

1. Nithin is fond .... eating sweets.
2. English is quite different .... Telugu.
3. Malavika fell ... her bicycle and broke her leg.
4. Ashwini drove her car .... the side gate.
5. I'll return your book .... a week.

Exercise - 2

✪ *Fill in the blanks with suitable Compound prepositions.*

1. Apple and banana are .... the most popular fruits.
2. Moiz usually sits .... Saikumar in the class.
3. There is something special .... our Headmaster.
4. A new bridge is being built .... the river.
5. She looks nice .... make-up.

C. Compound Prepositional Phrases

Compound Prepositional Phrases consist of two or more words, such as due to, because of, together with, etc.

Examples:

1. The rowdy was arrested <u>according to</u> IPC 420.
2. I cannot see the film because a tall man is sitting <u>infront of</u> me.
3. Vijayendra Prasad goes to school <u>along with</u> Vamsi Krishna daily.
4. Ring the alarm bell <u>in case of</u> emergency.

✪ *Study the following compound Prepositional Phrases and note the meanings given to each of them*

Comp.Prep.Phrases	Meanings
along with	together with
on account of	because of
by means of	through the agency of
apart from	separate from
ahead of	earlier than something/ somebody
in front of	located before
in place of	as a substitute for
inspite of	disregarding the difficulty
in case of	in the event of
by way of	via
due to	on account of
for the sake of	for the good of
in addition to	added to
in accordance with	in agreement with

Examples: The thief entered the house <u>by means of</u> a broken window.
2. Shruthi attends special classes on Sundays <u>in addition to</u> regular practice.
3. We postponed our trip to Ramoji Film City <u>due to</u> bad weather.
4. <u>Inspite of</u> being rich, my neighbour is not happy.

Exercise - 3

✪ *Fill in each blank with the correct Compound Prepositional Phrases from those given under each sentence.*

1. .... his injury, Umesh will play in Sunday's match.
a) Due to b) For the sake of c) In spite of

2. He sent me some flowers .... an apology.
a) by way of b) in case of c) apart from

3. Is there parking space .... the hotel?
a) ahead of b) in front of c) along with

4. She lost her way when she went into the jungle .... firewood.
a) for the sake of b) in addition to
c) in search of

Answers

Ex-1: 1) of 2) from 3) off 4) through 5) in
Ex-2: 1) among 2) beside 3) about 4) across 5) without
Ex-3: 1-c 2-a 3-b 4-c.



రచయిత
డి.నారాయణ,
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్

ఫిజిక్స్

గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?

1. ఒక వాహనం తన ప్రయాణ దూరంలోని మూడు సమ దూరాలను వరుసగా 80, 60, 30 కి.మీ. / గంట వేగంతో ప్రయాణిస్తే దాని సగటు వేగం ఎంత? (కి.మీ./గంటల్లో)
1) 60 2) 50 3) 48 4) 24

2. ఖగోళశాస్త్రంలో 'పార్‌సెక్' దేనికి ప్రమాణం?
1) దూరం 2) కాలం 3) వేగం 4) పౌనఃపున్యం

3. ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేని AC విద్యుత్‌కి సంబంధించిన అంశం?
1) వోల్టేజీ 2) కరెంట్ 3) పౌనఃపున్యం 4) పైవన్నీ

4. భూస్థావర (జియోస్టేషనరీ) ఉపగ్రహం భూమి కేంద్రం నుంచి సుమారు ఎంత ఎత్తులో ఉంటుంది?
1) 36000 కి.మీ. 2) 6,400 కి.మీ.
3) 21,000 కి.మీ. 4) 42,400 కి.మీ.

5. రేడియో రిసీవర్లలో ఉపయోగించే వలయం ఏది?
1) శుద్ధ నిరోధ వలయం 2) LC - ట్యాంక్ వలయం
3) శుద్ధ ప్రేరక వలయం
4) శుద్ధ కెపాసిటర్ వలయం

6. టెఫ్లాన్ పూత పూసిన లోహ పరికరాలను ఉపయోగించి అధిక వోల్టేజీ విద్యుత్ ప్రసారాలను నిలిపివేయకుండానే వాటిని తీసుకుని వెళ్లే తీగలను ముట్టుకుంటారు. ఎందుకంటే టెఫ్లాన్ ఒక...
1) విద్యుత్ బంధకం 2) అర్ధ వాహకం
3) విద్యుత్ వాహకం 4) అతివాహకం

7. గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?
1) పీడనం 2) ఆర్ద్రత
3) గాలి (పవన) వేగం 4) ఉష్ణోగ్రత

8. ప్రతిపాదన **(A):** పాలీవినైల్ క్లోరైడ్‌తో తయారైన రెయిన్ కోట్లను వర్షం నీరు తడపదు.
కారణం (R): పాలీవినైల్ క్లోరైడ్, నీటి మధ్య స్పర్శ కోణం 90° కంటే ఎక్కువ.
1) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ కాదు.
3) A, R రెండూ సరైనవి కావు.
4) A సరైంది. కానీ, R సరైంది కాదు.

9. శక్తి నిత్యత్వ నియమానికి ప్రతిరూపం -
1) లెంజ్ నియమం
2) ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం
3) కిర్కాఫ్ రెండో నియమం 4) పైవన్నీ

10. శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు ఘన పరిమాణం శూన్యం అవుతుంది.
2) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు పీడనం శూన్యం అవుతుంది.
3) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను పొందడం అసాధ్యం.
4) పైవన్నీ సరైనవే

11. కేంద్రక బలాలు....
1) ఆకర్షణ బలాలు 2) స్వల్ప అవధి బలాలు
3) అత్యంత బలమైన బలాలు 4) పైవన్నీ

12. రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
1) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం 4) పైవన్నీ

13. ఉష్ణశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చేది ఏది?
1) థర్మోకపుల్ 2) ఎలక్ట్రిక్ హీటర్
3) ఎలక్ట్రిక్ బల్బు 4) ఫొటో సెల్

14. స్వేచ్ఛగా కిందపడే వస్తువు...
1) మొత్తం యాంత్రిక శక్తి స్థిరం
2) స్థితిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
3) గతిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
4) 1, 3



రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

15. ఎత్తయిన ప్రదేశం (విమానం) నుంచి చూస్తే ఇంద్రధనస్సు ఏ ఆకారంలో కనిపిస్తుంది?
1) అర్ధ వృత్తం 2) వృత్తం
3) పరావలయం 4) ఏదీకాదు

16. 40°C వద్ద ఉన్న 500 మి.లీ. నీటిని అంతే పరిమాణంలో, 70°C వద్ద ఉన్న నీటికి కలిపితే ఫలిత ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) 110° C 2) 55°C 3) 40°C 4) 65°C

17. ఒక వ్యక్తికి సరైన దృష్టి కోసం డాక్టర్ +2D కటకం వాడమని సలహా ఇచ్చారు. అది ఏ రకమైన కటకం? దాని నాభ్యాంతరం ఎంత?
1) కుంభాకార, 100 సెం.మీ.
2) పుటాకార, 10 సెం.మీ.
3) కుంభాకార, 50 సెం.మీ.
4) పుటాకార, 50 సెం.మీ.

18. కాంతి విరళ యానకం నుంచి సాంద్రతర యానకంలోకి ప్రసరిస్తే, దాని తరంగదైర్ఘ్యం (λ), పౌనఃపున్యం (υ) విలువలు ఏ విధంగా ఉంటాయి?
1) λ, υ రెండూ పెరుగుతాయి
2) λ పెరుగుతుంది, υ స్థిరం
3) λ తగ్గుతుంది, υ స్థిరం
4) λ, υ రెండూ తగ్గుతాయి

19. వస్తువు గతిజ శక్తి వేటిపై ఆధారపడుతుంది?
1) ద్రవ్యరాశి, ఎత్తు 2) వేగం, కాలం
3) ఎత్తు, త్వరణం 4) ద్రవ్యరాశి, వేగం

20. సమ వేగంతో వెళ్లే వస్తువు ....
1) చలన దిశ స్థిరం, వడి అస్థిరం
2) వడి స్థిరం, చలన దిశ అస్థిరం
3) వడి, చలన దిశ రెండూ అస్థిరం
4) వడి, చలన దిశ రెండూ స్థిరం

21. మానవుడి గుండె సగటున నిమిషానికి 75 సార్లు కొట్టుకుంటుంది. అయితే దాని స్పందన పౌనఃపున్యం ఎంత? (హెర్ట్జ్‌లలో)
1) 1.25 2) 3.25 3) 4.25 4) 2.25

22. R నిరోధం ఉన్న n నిరోధాలను సమాంతరంగా కలిపితే, ఫలిత నిరోధం...
1) nR 2) n^2 R 3) $\frac{R}{n^2}$ 4) $\frac{R}{n}$

23. వర్షాకాలంలో రోడ్లపై నూనె పొరలు రంగుల్లో కనిపించడానికి కారణం?
1) ధ్రువణం 2) వ్యతికరణం
3) పరిక్షేపణం 4) విక్షేపణం

24. పౌనఃపున్య మాడ్యులేషన్‌లో (FM) వాహక తరంగం పౌనఃపున్యం దేనికి అనుగుణంగా మారుతుంది?
1) సంకేత తరంగ తక్షణ పౌనఃపున్యం
2) సంకేత తరంగ తక్షణ దశ
3) సంకేత తరంగ తక్షణ కంపన పరిమితి
4) సంకేత తరంగ తక్షణ వేగం

25. నక్షత్రం నుంచి వెలువడే కాంతి క్రమంగా ఎరుపు రంగుకి మారితే, అది దేన్ని సూచిస్తుంది?
1) నక్షత్రం భూమి వైపు రావడాన్ని
2) నక్షత్రం విరామ స్థితిలో ఉండటాన్ని
3) నక్షత్రం భూమికి దూరంగా వెళ్లడాన్ని
4) నక్షత్రం ఉష్ణోగ్రత క్రమంగా తగ్గడాన్ని

జవాబులు

1-3	5-2	9-4	13-1	17-3	21-1	25-3
2-1	6-1	10-4	14-4	18-3	22-4	
3-3	7-1	11-4	15-2	19-4	23-2	
4-4	8-1	12-3	16-2	20-4	24-1	

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



క్రీడలు టెస్ట్ సిరీస్ నెగ్గిన భారత్ — ఆగస్టు 14

శ్రీలంకలో శ్రీలంకతో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-0 తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లి సేన ఘనత సాధించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా శిఖర్ ధావన్ నిలిచాడు.

జీవించదగిన అత్యుత్తమ నగరం ఏది..?

జాతీయం

ఆగస్టు 13: కీలక బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లో ఆరు కీలక బిల్లులపై సంతకాలు చేశారు. ఆయన ఆమోదం లభించడంతో ఇకపై అవి చట్టాలుగా రూపుదాల్చనున్నాయి.

★ బ్రిటిష్ కాలంనాటి రెండు చట్టాల స్థానంలో రూపొందించిన ది అడ్మిరాలిటీ (పరిధి, మారిటైమ్ క్లెయిమ్‌ల చెల్లింపు) బిల్లు; బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు (సవరణ) బిల్లు; జమ్మూ-కశ్మీర్‌కు వర్తించే గణాంకాల సేకరణ (సవరణ) బిల్లు; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు; నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (సవరణ) బిల్లు; ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ బిల్లులపై రామ్‌నాథ్ సంతకాలు చేశారు.

ఆగస్టు 14: భారతీయ భాషల్లో గూగుల్ వాయిస్ సెర్చ్

టెక్నాలజీ దిగ్గజ సంస్థ గూగుల్ తన వాయిస్ సెర్చ్ ఫీచర్‌కు కొత్తగా 8 భారతీయ భాషలను జోడించింది. ఇప్పటి వరకు హిందీ, ఇంగ్లిష్ భాషల్లోనే గూగుల్ వాయిస్ సెర్చ్ సౌలభ్యం అందుబాటులో ఉంది. ఇప్పుడు తెలుగు, బెంగాలీ, మలయాళం, తమిళం, గుజరాతీ, కన్నడ, మరాఠీ, ఉర్దూ భాషల్లోనూ దీన్ని అందించనున్నామని సంస్థ తెలిపింది.

★ గూగుల్ యాప్‌లో వాయిస్ సెట్టింగ్స్‌లో కావాల్సిన భాషను ఎంచుకోవాలని సూచించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 149 భాషలకు ఈ వెసులుబాటు ఉంది.

ఆగస్టు 15: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశవ్యాప్తంగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆధార్ నుంచి అంతరిక్షం దాకా అన్ని అంశాలను స్పృశించారు.

★ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే 2022 నాటికి ప్రతి పేద వ్యక్తికి పక్కా ఇల్లు నిర్మించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు, నల్లధనంపై కొరడా సహా తన ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణలు, పథకాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్య సాధన కోసం 'భారత్ చోడో' అని నినదించినట్లు ఇప్పుడు 'భారత్ జోడో' నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

★ సమష్టి సంకల్ప శక్తి ద్వారా 2022 నాటికి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసే దిశగా నవభారతాన్ని ఆవిష్కరించాలని మోదీ పేర్కొన్నారు.

★ ప్రధాని హోదాలో మోదీ చేసిన నాలుగు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ఇదే అత్యంత చిన్న ప్రసంగం (సుమారు 56 నిమిషాలు) కావడం విశేషం.

ఆగస్టు 16: రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి

గత జూన్‌తో ముగిసిన 2016-17 పంట సంవత్సరంలో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 27.56 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంచనా వేసిన దానికంటే 20.30 లక్షల టన్నులు అధిక దిగుబడి వచ్చినట్లు పేర్కొంది.

★ 2015-16 (జులై - జూన్)లో 25.17 కోట్ల టన్నుల దిగుబడి వచ్చింది. 2013-14 లో వచ్చిన 26.50 కోట్ల టన్నుల దిగుబడే ఇంతవరకు రికార్డు.

★ వరి దిగుబడులు 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు, గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, తృణధాన్యాలు 3.85 కోట్ల టన్నుల నుంచి 4.41 కోట్ల టన్నులకు, పప్పుధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగాయి.

★ కంది, మినపప్పుల దిగుబడులు చాలా బాగుండటం గమనార్హం. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది.



ఆగస్టు 17: అమెరికా నుంచి అపాచీ హెలికాప్టర్లు

సైన్యం కోసం అమెరికా నుంచి ఆరు అధునాతన అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన దిల్లీలో సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రూ. 4,168 కోట్ల విలువైన ఈ ప్రతిపాదన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. దీనికి తోడు అధునాతన గ్రిగోరివిచ్ శ్రేణి స్టెల్త్ యుద్ధనౌకలకు రూ. 490 కోట్లతో రెండు జోర్యా గ్యాస్ టర్బైన్ ఇంజిన్లు కొనుగోలు చేయడానికి కూడా డీఏసీ ఆమోదం తెలిపింది

అంతర్జాతీయం

ఆగస్టు 12: కెన్యా అధ్యక్షుడిగా మళ్లీ ఉహురు కెన్యట్టా



ఆఫ్రికా దేశమైన కెన్యా అధ్యక్షుడిగా ఉహురు కెన్యట్టా రెండోసారి ఎన్నికయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో 54.27 శాతం ఓట్లు దక్కించుకున్న కెన్యట్టా విజయం సాధించినట్లు కెన్యా ఎన్నికల సంఘం ప్రకటించింది.

★ ప్రతిపక్ష నేత రైలా ఓడింగా 44.74 శాతం ఓట్లు పొందారు. అయితే ఎన్నికలు సక్రమంగా జరగలేదని, రిగ్గింగ్, ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందని ఓడింగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు నిర్వహించిన ఆందోళనలు హింసాత్మకంగా మారి, 11 మంది మరణించారు.

ఆగస్టు 14: కలరా బారిన యెమన్

యెమన్‌లో కలరా విజృంభిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) వెల్లడించింది. 2017 ఏప్రిల్ నుంచి 5 లక్షలకుపైగా ప్రజలు దీని బారినపడగా 1975 మంది మృతి చెందినట్లు పేర్కొంది.

వార్తల్లో ప్రదేశాలు

ఆగస్టు 14:

హైదరాబాద్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు

ప్రపంచ పారిశ్రామికవేత్తల (వ్యవస్థాపకుల) వార్షిక శిఖరాగ్ర సదస్సును 2017 నవంబరు 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ హాజరుకానున్నారు. అగ్ర రాజ్యమైన అమెరికా ఈ సదస్సును నిర్వహిస్తుండటం విశేషం.


ఆగస్టు 16: అత్యుత్తమ నగరంగా మెల్‌బోర్న్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ రూపొందించిన గ్లోబల్ లివబిలిటీ నివేదిక ప్రకారం ప్రపంచంలో జీవించదగిన అత్యుత్తమ నగరంగా ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్ ప్రథమస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో వియన్నా (ఆస్ట్రియా), వాంకోవర్ (కెనడా) ఉన్నాయి.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆగస్టు 17:

స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు



తెలుగు రాష్ట్రాల్లోని 35 ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి 172 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికకగా వీటిలో 35 పాఠశాలలు తెలుగు రాష్ట్రాలకు చెందినవి కావడం విశేషం (ఏపీ నుంచి 21, తెలంగాణ నుంచి 14 ప్రభుత్వ పాఠశాలలు).

★ స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్రం ఈ పురస్కారాలను అందిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు ఉన్న సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వీటిని ప్రకటించింది.

★ తమిళనాడు నుంచి అత్యధికంగా 25 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యుత్తమ ఆరోగ్య-పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్న ఒక్కో పాఠశాలకు రూ. 50 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది కొత్తగా 84,876 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు కేసీఆర్ చెప్పారు.

★ 1936 లో నిజాం కాలంలో భూసర్వే జరిగిందని, ఆ తర్వాత మళ్లీ తమ ప్రభుత్వమే సమగ్ర భూ సర్వేను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బడ్జెట్‌లో సింహభాగాన్ని సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పరిపూర్ణం చేసేందుకు నడుం బిగించినట్లు చెప్పారు.

★ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21.7 శాతం ఆదాయ వృద్ధి రేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

ఆగస్టు 15: తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిరుపతిలోని తారకరామ మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల కోసం రూ. 43 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పింఛనును రూ. 7 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు.

పురుషోత్త పట్నం ఎత్తిపోతల ప్రారంభం

✪ గోదావరి నదిని ఏలేరుతో అనుసంధానించే పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఆగస్టు 16: ఐయూఐహెచ్ శంకుస్థాపన

రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మక ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఐయూఐహెచ్), అమరావతి మెడిసిటీ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుపై ఐయూఐహెచ్ రూ. 1600 కోట్లు వెచ్చించనుంది.

సిద్దిపేటకు ఐఎస్‌ఓ 9001-2015 ధ్రువపత్రం

✪ అభివృద్ధి, సంస్కరణలతో దూసుకెళ్తున్న సిద్దిపేట పురపాలిక మరో ఘనత సాధించింది. ఐఎస్‌ఓ 9001-2015 ధ్రువపత్రానికి ఎంపికై, రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన తొలి పురపాలికగా నిలిచింది.

ఆగస్టు 16: తెలంగాణ పదాలతో నిఘంటువు

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రజల భాష, యాస చిరకాలం ఉండేలా లక్ష పదాలతో నిఘంటువు తయారీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అరుదైన పదాలన్నింటినీ సేకరించి అక్షరబద్ధం చేయాలనేది ప్రణాళిక. పదాల అన్వేషణకు అమరేశం రాజేశ్వర్ శర్మ, కట్టా శేఖర్ రెడ్డి, రవ్వా శ్రీహరి, ఘంటా చక్రపాణి, డాక్టర్ నలిమెల భాస్కర్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు.

'ఓడీఎఫ్'గా హైదరాబాద్

✪ హైదరాబాద్ మహా నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా (ఓడీఎఫ్) ప్రకటిస్తూ జీహెచ్‌ఎంసీ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 11:

సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్ ప్రసూన్ జోషి



సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్‌గా కవి, పద్మశ్రీ ప్రసూన్ జోషి నియమితులయ్యారు. వచ్చే మూడేళ్ల కాలానికి ప్రసూన్ ఈ పదవిలో కొనసాగుతారు. పహ్లాజ్ నిహ్లాని స్థానంలో ప్రసూన్ నియమితులయ్యారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా విద్యాబాలన్, గౌతమి, జీవిత తదితరులు నియమితులయ్యారు.

✪ నాటి తరం పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సౌహార్ద్ర రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఆయన్ను ఎంపిక చేసింది.

ఆగస్టు 14:

ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి, డాక్టర్ 'దీదీ'గా ప్రఖ్యాతిగాంచిన భక్తియాదవ్ (91) ఇండోర్‌లో మరణించారు. మధ్యప్రదేశ్ తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన భక్తియాదవ్ గైనకాలజిస్టుగా అందించిన సేవలకు కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది.

అవార్డులు

ఆగస్టు 14:

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

కేంద్ర ప్రభుత్వం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల్లో ప్రతిభావంతమైన సేవలు అందించిన 990 మందికి అత్యున్నత పోలీసు పతకాలు ప్రకటించింది. వామపక్ష తీవ్రవాదులతో జరిగిన పోరులో ప్రాణాలర్పించిన చత్తీస్‌గఢ్ పోలీసు జవాను కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని ప్రకటించారు. కీర్తిచక్ర పురస్కారాన్ని అయిదుగురికి ప్రకటించారు. హవల్దార్ గిరిస్ గురుంగ్, మేజర్ డేవిడ్ మన్లుం, కమాండెంట్ ప్రమోద్ కుమార్ మరణానంతరం కీర్తిచక్రకు ఎంపికయ్యారు. మిగిలిన ఇద్దరిలో మేజర్ ప్రీతం సింగ్ కున్వార్, చేతన్ కుమార్ చీతా ఉన్నారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!

ఎదుటివారిని చూసి ప్రేమ పూర్వకంగా నవ్వగలిగితే అదే మనం వారికిచ్చే అందమైన బహుమతి

– మదర్ థెరెసా

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Produce = ఉత్పత్తిచేయు

● మధుకరం = తుమ్మెద


సరదా పదాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Summer	వే ☐ ☐	5. Pay	వే ☐ ☐
2. Flute	వే ☐ ☐	6. God	వే ☐ ☐
3. Speed	వే ☐ ☐	7. Function	వే ☐ ☐
4. Heat	వే ☐ ☐	8. Dawn	వే ☐ ☐

- డీ దయామతి, హన్మకొండ

దారేది?



చుట్టూ జంతువులు... మధ్యలో మనం!



హాయ్ నేస్తాలూ! బాగున్నారా? నేనీమధ్య ఓ జూ కాని జూకెళ్లొచ్చా. ఊపిరి బిగబట్టుకుని కాలం గడిపొచ్చా. తలుచుకుంటేనే ఈ పర్యటన ఎంతో వింతగా.. గమ్మత్తుగా.. అనిపిస్తోంది. ఆ భలే భలే విశేషాలన్నీ మీతో పంచుకోకుంటే ఎలా? అందుకే ఇలా వచ్చేశా.



చిన్నూ కబుర్లు



చుట్టూ పులులు తిరుగుతుంటే మధ్యలో కూర్చుని భోజనం చేశా. సింహం దగ్గరగా వస్తుంటే కాలు మీద కాలేసుకుని ఐస్‌క్రీంలు తింటూ ఆనందించేశా. జంతువులన్నీ భయంకరంగా అరుస్తుంటే రాత్రివేళ మెత్తని పక్కపై పడుకుని ఓ కునుకేసేశా. 'కోతల రాయుడు కోతలు కోస్తున్నాడు. అన్నీ అబద్ధాలే' అనుకుంటున్నారా? అదేం కాదు. ఇదంతా నిజంగా నిజమే.

* మామూలుగా మనం ఎప్పుడైనా జూకి వెళ్లామనుకోండి. జంతువులన్నీ బోనుల్లో ఉంటాయి. మనం బయట స్వేచ్ఛగా తిరుగుతూ వాటిని చూస్తుంటాం. అంతేకదూ!

* మరి నేనెళ్లిన చోటు మాత్రం దీనికి పూర్తిగా భిన్నం. యూకేలోని కెంట్ దగ్గరుందిది.

* ఓ అద్దాల ఇంట్లో తలుపులేసుకుని నేనుంటే ఆ బయట అంతా పులులు, బోలెడు అడవి జంతువులూ తిరుగుతున్నాయి. లోపల నుంచి దగ్గరగా వాటిని చూస్తూ నేను ఆనందించేసానన్నమాట.

ఒక్కసారైతే నేనున్న అద్దం దగ్గరకి పెద్ద పులి వచ్చేసింది. అప్పుడు చాలా భయమేసి పక్క గదిలో ఉన్న అమ్మ దగ్గరికి పరిగెట్టేశా.

* అసలు ఈ చోటు ఏంటంటే..? ఇదో సఫారీ. మొత్తం 600 ఎకరాల్లో చిక్కగా చెట్లుంటాయి. వాటిలో రకరకాల జంతువులు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి.

* మామూలుగా సఫారీల్లో వీటిని చూసేందుకు మనల్ని జీపుల్లాంటివాటిపై ఎక్కించుకుని తిప్పి తీసుకొస్తారంతే. ఇక్కడ అదొక్కటే కాకుండా అద్దాలతో ఉన్న ఓ చక్కని ఇల్లుంది. దాంట్లో రెండు పడకగదులు, వంటిల్లు, హాలూ ఉన్నాయి. ఎవరైనా అద్దెకు తీసుకుని కొన్ని రోజులక్కడ బస చేయొచ్చు. నాలా వింత అనుభవాల్ని ఆస్వాదించొచ్చు. కావాలంటే మీరూ ఓసారి వెళ్లిరండి మరి. బైబై.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! ఎన్ని సార్లు పిలుస్తున్నా పలకవేంటి?

రాము: మీరే కదా టీచర్ అనవసరమైన విషయాలు పట్టించుకోవద్దన్నారు!

టీచర్: 30 + 30 ఎంత అవుతుంది?

రఘు: ఆరు టీచర్...

టీచర్: కాస్త బుర్ర పెట్టి చెప్పు!

రఘు: నా జవాబు సరైనదే టీచర్. 0కి విలువ లేదని మీరే కదా చెప్పారు!

- బరాటం రామారావు, నిజామాబాద్

చిలిపి ప్రశ్న

నీళ్లు ఎందుకు తాగుతాం?

- జీ రమేష్, పెనుబర్తి

ఏది భిన్నం?







పరివర్తన

కథ

'నాన్నా! రేపు మా తరగతిలోని పిల్లలంతా పరీక్ష ఫీజు చెల్లించాలని హెడ్మాస్టారు చెప్పారు.' ఇంట్లోకి అడుగు పెడుతూనే అన్నాడు రఘు.

అప్పుడే కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చిన కేశవులు కొడుకు మాటలు విని 'అలాగా! ఫీజు ఎంతేమిటి?' అని అడిగాడు.

రెండు వందలని మెల్లగా చెప్పాడు రఘు.

'అవునా! రెండు వందలా? ఈ సారి బాగా పెంచేశారే! సర్లే. రేపు బడికి వెళ్లేప్పుడు ఇస్తాలే' అంటూ పెరట్లోకి నడిచాడు కేశవులు.

మరుసటి రోజు ఉదయం రఘు బడికి వెళ్లేందుకు తయారవుతుండగా కేశవులు అతని వద్దకి వచ్చి 'ఇదిగోరా రెండు వందలు. జాగ్రత్త మరి. వెళ్లగానే టీచరుకి ఇవ్వు'. అంటూ జేబులో డబ్బులు పెట్టాడు. 'సరే నాన్నా!' అంటూ బయటకు నడిచాడు రఘు. రఘు కాస్తంత దూరం నడవగానే అతని స్నేహితుడు అమర్ ఎదురయ్యాడు.


'ఏరా మీ నాన్న ఫీజు డబ్బులిచ్చారా?' ఆత్రుతగా అడిగాడు అమర్.

'ఇచ్చార్రా. మరి మీ నాన్నా?' అమర్ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగాడు రఘు.

'నేను ఫీజు రెండు వందల యాభై రూపాయలని చెబితే మారు మాట్లాడకుండా ఇచ్చేశార్రా మానాన్న' గొప్పగా చెప్పాడు అమర్.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే వాళ్లు చెల్లించవలసిన ఫీజు వంద రూపాయలే. తమ తల్లిదండ్రుల నుంచి ఎక్కువ డబ్బు తీసుకుని, వాటితో సినిమాకి వెళ్లాలని పథకం వేసుకున్నారు రఘు, అమర్. ఇద్దరిదీ ఒకే తరగతి. ఒకే బెంచీలో కూర్చుంటారు. కలసి తిరుగుతుంటారు. తల్లిదండ్రుల్ని నమ్మించి భలేగా డబ్బులు తీసుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు. చెరో వంద వారి తరగతి ఉపాధ్యాయుడికి ఫీజు చెల్లించారు.

మరునాడు ఆదివారం కావడంతో ఇద్దరూ ఆడుకోవడానికి వెళుతున్నామని చెప్పి టౌనుకు బయలుదేరారు. సినిమా చూసి, ఆ తర్వాత మిఠాయి దుకాణానికి వెళ్లి తమకు ఇష్టమైన తినుబండారాలెన్నో కొనుక్కుని తిన్నారు. ఆనందంగా గడిపారు. చీకటి పడే వేళకు ఇంటికి చేరుకున్నారు. రఘు ఆట నుంచి ఇంటికి వస్తున్నట్లుగా నమ్మించేందుకు ఒక క్రికెట్ బ్యాటు చేతిలో పట్టుకుని



మెల్లగా ఇంట్లోకి అడుగు పెట్టాడు. అదే సమయంలో పక్క గదిలో తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్న మాటలు విని ఆగిపోయాడు. కిటికీలోంచి లోపలికి చూశాడు. మంచం మీద కేశవులు జ్వరంతో వణికిపోతూ ఉన్నాడు. అతని భార్య సపర్యలు చేస్తూ 'వచ్చిన కూలి డబ్బులన్నీ పిల్లాడి ఫీజు కోసం ఇచ్చేశావు. మందులు తెద్దామంటే ఇంట్లో రూపాయి కూడా లేదు' అంది. అందుకు కేశవులు 'సమయానికి ఫీజు కట్టకపోతే రఘును పరీక్షలకు అనుమతించరు. నాకు మామూలు జ్వరమేగా వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలే' అన్నాడు మూలుగుతూ.

'అలా అంటే ఎలా? నేను పక్కింటి వాళ్ల దగ్గరకెళ్లి ఓ యాభై రూపాయలు అడిగి మందులు కొని తెస్తాను' అంటూ లేవబోయిన ప్రమీల చేయి పట్టుకుని ఆపి 'నా మాట విను రేపు చూద్దాంలే. ఇప్పుడు అప్పు చేయడం ఎందుకు?' అన్నాడు కేశవులు.

అదంతా చూస్తున్న రఘుకు బాధగా అనిపించింది. తన విలాసాల కోసం ఖర్చు చేసిన ఆ వంద రూపాయలు ఎంత విలువైనవో తెలిసి వచ్చింది. అదీగాక రోజు వారీ కూలికి వెళ్లి డబ్బు సంపాదించే తన తండ్రి శ్రమ విలువను అర్థం చేసుకోలేకపోయానని బాధపడ్డాడు. తన ఫీజు కోసం ఉన్న డబ్బులన్నీ ఇచ్చిన తండ్రి మంచితనాన్ని తలుచుకోగానే దుఃఖం తన్నుకు వచ్చింది. గదిలోకి పరుగున వెళ్లి తండ్రిని అమాంతం కౌగిలించుకున్నాడు. వెక్కివెక్కి ఏడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. తన తప్పును క్షమించమని విలపించాడు. వాస్తవాన్ని చెప్పినందుకు రఘును తల్లిదండ్రులు కోపగించుకోలేదు. పైగా 'చూడు రఘూ! నువ్వే మా సర్వస్వం. నీ కోసం, నీ చదువు కోసం ఏమైనా చేస్తాం. నువ్వు మాలా కూలి బతుకు బతక కూడదన్నదే మా కోరిక. జరిగింది మరిచిపో. చేసిన తప్పు తెలుసుకున్నావు కదా. అదే చాలు. ఇక మీదట నీకేం కావాలన్నా సంకోచం లేకుండా మమ్మల్ని అడుగు. మేం తెచ్చిపెడతాం. మళ్లీ ఇలాంటి పొరపాటు చేయకు' అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ ఘటన రఘులో గొప్ప మార్పు తెచ్చింది. ఎప్పుడూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, తన మిత్రుడిలోనూ అలాంటి పరివర్తన తీసుకొచ్చాడు.

- పెండెం జగదీశ్వర్

జవాబులు: ఏది భిన్నం: a చిలిపిప్రశ్న: తినలేం కాబట్టి! సరదా పదాలు: 1.వేసవి 2.వేణువు 3.వేగము 4.వేడిమి 5.వేతనం 6.వేలుపు 7.వేడుక 8. వేకువ

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉరకలెత్తిన నల్లవాగు

నిజాంసాగర్ మండలంలోని నల్లవాగు ఆన కట్ట పొంగిపొర్లుతోంది. మెదక్ జిల్లా నుంచి వరద రావడంతో నల్లవాగు జలకళను సంతరించుకుంది. ఆదివారం ఉదయం ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరగడంతో నిండిపోయింది నీరు కట్ట పైనుంచి పొంగిపొర్లుతోంది. సుమారు ఐదు వేల క్యూసెక్కుల చొప్పున నల్లవాగు వరద నీరు మంజీరాలోకి వెళుతోంది.

– న్యూస్‌టుడే, నిజాంసాగర్



కాకివాగుకు మొదటిసారిగా..

రెండు నెలలుగా తగిన వర్షాలు లేక వట్టిపోయిన కాకివాగుకు జలకళ సంతరించుకొంది. మండలంలో శనివారం ఏకధాటిగా మూడు గంటల పాటు వర్షం కురిసింది. ఖరీఫ్‌లో ఇదే పెద్ద వర్షం కావడం గమనార్హం. కాకివాగు మొదటిసారి నీరు ప్రవహించింది. పిట్లం ఊరచెరువులోకి భారీగా నీరు చేరడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పిట్లం





ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్. వి. ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాథ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్డ్ క్రిప్స్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అఫ్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆప్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఘీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ఛాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: ఛోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కాల్ జోన్స్ & ఛాక్లెట్ ఆల్మండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: రాజాబాబు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

HBO: **ఉదయం:** 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, **మధ్యాహ్నం:** 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, **సాయంత్రం:** 04-15 ద డార్క్ నైట్ రైజెస్, **రాత్రి:** 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పత్తిలో గులాబీరంగు పురుగు - సమగ్ర నివారణ
2. దక్షిణ మండలంలో సాగు చేసుకోదగ్గ ప్రత్యామ్నాయ పంటలు
3. డ్రమ్‌సీడర్ యంత్రంతో వరి నాట్లు, కలుపు నివారణ పద్ధతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



ETV తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. పత్తిలో పెరుగుతున్న చీడపీడల ఉధృతి- ఆందోళనలో కరీంనగర్ కర్షకులు
2. రైతులకు దక్కని ఉల్లి గిట్టుబాటు ధర- సామాన్యులకు కన్నీరు తెప్పిస్తున్న ఉల్లిగడ్డ

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పుదీనా సాగు వివరాలు

పుదీనా సాగు గురించి కంపసాగర్ కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త హారిక సూచించారు. పుదీనా ఔషద మొక్క. దీని ఆకులను ఎక్కువగా వంటలలో సువాసన కోసం సుగంధ ద్రవ్యం గాను వివిధ రకాల పచ్చళ్ల తయారి లోను, సలాడ్‌ల లోను వాడతారు. ఈ మొక్క 40 సె.మీ. ఎత్తు వరకు పెరుగుతుంది. ఆకులు గుండ్రంగా ఆకుల పైభాగం మందంగా ముదురాకుపచ్చ రంగులో ఉంటాయి. ఇందులో మెంథాల్ అనే సుగంధ నూనె చాలా తక్కువ పరిమాణంలో ఉంటుంది. కానీ కార్వోస్ అనే సుగంధ పదార్థం ఎక్కువగా ఉండి సువాసనను, ప్రత్యేకమైన రుచిని కలిగిస్తుంది. పుదీనా ఆకుల కాండం నుండి తీసే నూనెను మెంథాల్ అంటారు. మెంథాల్‌ను ఎక్కువగా ఔషధాల తయారిలో, షేవింగ్, టూత్‌పేస్ట్ తయారిలోను వాడుతుంటారు. మెంథాల్ నూనె శాతం ఆకుల్లో 0.3.నుండి 0.8 వరకు, కాండంలో 0.1 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ మెంథాల్ నూనె కోసం సాగు చేసే పుదీనా జాతులు ప్రధానంగా నాలుగు రకాలుంటాయి.

★ జపనీస్ మెంట్, పిప్పర్ మెంట్, స్పేయర్ మెంట్, బెర్గా మెంట్. వీటిలో గుర్తింపు పొందిన శివాలిక్, హిమాలయ, కోసి, సిక్టమ్ రకాలు మాత్రమే నూనె కోసం సాగు చేస్తారు.



వాతావరణం: ఆకుకూరగా సాగుకు సమశీతోష్ణ, ఉష్ణ ప్రాంతాలు అనువైనవి. ఉష్ణోగ్రత 20-25 డిగ్రీలు ఉంటే ఆకు పెరుగుదల ఉంటుంది. నూనె కోసం అయితే ఎత్తైన చల్లని ప్రాంతాలు సాగుకు అనుకూలం.

నేలలు: సారవంతమైన అధిక సేంద్రియ పదార్థాలు గల తేలికపాటి ఇసుక నేలలు, మురుగునీరు పోయే వసతి గల తేలికపాటి ఒండ్రు నేలలు అనుకూలం నీరు నిలిచే నల్లరేగడి నేలలు పనికిరావు.

విత్తనం: పుదీనాను కాండం ముక్కలు నాటుకోవడం ద్వారా సాగు చేయవచ్చు. 2-3 కణుపులు కలిగిన ముక్కలు ఎన్నుకోవాలి. ఎకరాకు 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం అవుతాయి.

విత్తనశుద్ధి: కాండం ముక్కలను లీటర్ నీటికి కార్బండిజమ్ 1 గ్రా. లేదా కాప్టాన్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. కలిపిన ద్రావణంలో పది నిమిషాలు ముంచి నాటుకోవడం వల్ల వేరుకుళ్లను అరికట్టవచ్చు.

నాటే విధానం: వరుసల మధ్య 30 లేదా 45 సె.మీ. వరుసల్లో మొక్కల మధ్య 10 సెం.మీ. ఎడంతో 1-2 సెం.మీ. లోతులో ఒక కణుపు తప్ప నిసరిగా భూమిలో ఉండేలా నాటాలి.

నాటే సమయం: ఆకుకూర కోసం సంవత్సరం పొడవునా నాటుకోవచ్చు. నూనె కోసం సాగు చేస్తే నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 లోపు నాటుకోవాలి. లేదా నూనె దిగుబడి తగ్గుతుంది.

ఎరువులు: ఆఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 85 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేయాలి. నత్రజని 3 దఫాలుగా అనగా ఆఖరి దుక్కిలో సగం, మిగతా సగం 40 రోజులకు, 80-90 రోజులకు వేసుకోవాలి.

–న్యూస్‌టుడే, త్రిపురారం.

పంటమార్పిడి-అంతరపంటలు

ఒకే పంటను ఒకే పొలంలో వరుసగా పండించడం వల్ల చీడపీడల ఉధృతికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయని, తద్వారా దిగుబడులపై ప్రభావం పడుతుందని కనుక పంటల మార్పిడి పాటించాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్యాం సూచించారు. పురుగు జీవిత చక్రం ముగించుకొని హాని కల్గించే స్థితికి చేరుకుంటుంది. ఒక పంటపై ఆశించే పురుగులు మరో పంటను ఆశించడం తక్కువ. పంట మార్పిడి చేస్తే పురుగు జీవితచక్రం ఛేదింపపడుతుంది. అవి వృద్ధి చెందడానికి ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతాయి.



కందిలో అంతరపంటగా పెసర

సాధారణంగా పాటించే పంటల సరళి అంతరపంటలు: పప్పుధాన్యపు పంట ఆహారపంట-పప్పుధాన్యపు పైరు, చిరుధాన్యాలు ఆహారపంట-చిక్కుడు జాతి పచ్చిరొట్ట పైరు, వరి-పప్పుధాన్యపు పంట/వేరుశనగ/మొక్కజొన్న, పత్తి-జొన్న/మొక్కజొన్న, పొగాకు-మిరప/కూరగాయలు, చెరకు వరి/వేరుశనగ/కంది/ఆముదం/సజ్జ/జొన్న/

పంట మార్పిడి క్రమం: ఆహార వాణిజ్యపంటలు ఒకసారి, పప్పుజాతి పంటలు మరోసారి మార్పిడి చేయాలి. అవసరమైతే గడ్డిజాతి పైర్లు వేసుకోవాలి. భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్ట పైర్లు వేయాలి. పప్పుజాతి పంటల వేర్ల బుడిపెల్లో రైజోబియం సూక్ష్మజీవులు గాలి లోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందిస్తాయి.


–న్యూస్‌టుడే, ఖానాపురం.


జలకళతో కౌలాస్ నాలా ప్రాజెక్టు

కౌలాస్ కళకళ

రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కౌలాస్ నాలా ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం(మహారాష్ట్ర, కర్ణాటక)లో కురిసిన వర్షాలకు వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 458 మీటర్లు.. 1.237 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కల్గి ఉంది. ఆదివారం 455.10 అడుగుల నీటి మట్టంతో, 643 ఎంసీఎఫ్టీ నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ రాజ్‌కమల్ తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో 115. 20 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఆయన తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 493 క్యూసెక్కుల మేర వరద నీరు ప్రాజెక్టులోకి చేరినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటితో వరి సాగు గట్టెక్కుతుందని ఇక్కడి రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

– న్యూస్‌టుడే, జుక్కల్



మున్నూరుకాపులు రాజకీయాలకు అతీతంగా కలిసి ఉండాలి

రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: మున్నూరుకాపులు రాజకీయాలకు అతీతంగా కలిసి ఉండి ఐక్యతతో ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో ఈ స్థాయికి ఎదగడానికి కులమే ప్రధాన పాత్ర పోషించిందన్నారు. కులంలో ఐకమత్యం చాలా అవసరమన్నారు. ముఖ్యమంత్రి మున్నూరుకాపుల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారని తెలిపారు. ఆయన్ను ఎప్పటికి మరువలేనని చెప్పారు. కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గు పడకూడదని కులం పేరు చెప్పుకొని అన్ని రంగాల వారు పనిచేయాలన్నారు.

మున్నూరు కాపు విద్యార్థులను గుర్తించి విద్య, క్రీడారంగాల్లో వారికి ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తన సామాజిక వర్గమైన కుల సంఘానికి ఎప్పటికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఐకమత్యం చాటుకునేందుకు, కలిసికట్టుగా ఉండేందుకు తరచూ కుల సంఘం సమావేశాలు, సన్మాన కార్యక్రమాలు, విద్యార్థులు, క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతుల వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి జ్ఞాపికలు, ప్రోత్సాహ నగదు బహుమతి అందజేశారు. అనంతరం డీఎస్‌ను సన్మానించారు. ఆత్మీయ సన్మాన సభ సందర్భంగా ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగరపాలక సంస్థ మేయర్ ఆకుల సుజాత, మాజీ మేయర్ సంజయ్ తదితరులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు యెండల శంకర్, దారం సాయిలు, బంటు బాలవర్ధి, బంటు రాజయ్య, శరత్‌కుమార్, బలరాం, ప్రవీణ్, శంకర్, వెంకులు, యెండల లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు పుప్పాల శోభ, కార్పొరేటర్ సూదం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం సభ్యులు

ఇందూరును ఎప్పటికీ మరచిపోను

వీడ్కోలు సమావేశంలో యోగితారాణా

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: నేను ఏ స్థాయిలో ఉన్నా.. ఎక్కడా పనిచేసినా ఇందూరు జిల్లాను మాత్రం ఎప్పటికీ మరిచిపోలేనని హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన యోగితారాణా అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఐకాస ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని కంఠేశ్వర్ ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్‌లో యోగితారాణాకు ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితారాణా మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు, ఉద్యోగులు నాపై ఆధారాభిమానాలు చూపించారని, నాకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు వచ్చాయంటే ఉద్యోగుల కృషితోనే సాధ్యం అయిందని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. తనను ఇక్కడికి కలెక్టర్‌గా పంపించిన ముఖ్యమంత్రికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉద్యోగులు తమ పని చేసిన సందర్భంలో ప్రజల మన్ననలు పొందిన నాడే ఆ ఉద్యోగికి గుర్తింపు వస్తుందని తెలిపారు. ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, ఎంత మందికి సాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. అవినీతికి అస్కారం లేకుండా పట్టుదల, ధృడ సంకల్పంతో పని చేస్తే దానంతట అదే గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. రెండేళ్ల కాలంలో తనకు సహకరించిన అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగులు నిజాయతీగా, నిబంధనతో, పారదర్శకంగా పని చేయాలన్నారు. కలెక్టర్‌గా యోగితారాణా కష్టపడి పని చేయడంతోనే జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. పోలీస్ కమిషనర్ కార్తికేయ మాట్లాడుతూ.. యోగితా రాణా కలెక్టర్‌గా పోలీస్ శాఖకు అన్నివిధాలుగా సహకారం అందించారని చెప్పారు. శాంతిభద్రలను కాపాడంలో మా శాఖకు మంచి సలహాలు ఇచ్చారని చెప్పారు. బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఐఏఎస్ శిక్షణ తరువాత బోధన్ సబ్ కలెక్టర్‌గా వచ్చిన నేను యోగితారాణా నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. అనంతరం డీఎఫ్‌వో ప్రసాద్, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ వెంకట్, ఆర్డీవో వినోద్‌కుమార్, ఏడో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, తదితరులు యోగితా రాణా చేసిన కృషిని కొనియాడారు. జ్ఞాపికను అందజేసి ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ గోవింద్, డీఈవో రాజేష్, ఏసీపీ ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. పలు సంఘాల నాయకులు సత్కరించారు.


వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న యోగితా రాణా

FOREST JOBS ఉదయం & సాయంత్రం బ్యాచ్‌లు కలవు
క్లాసులు ప్రారంభమైనవి
ప్రొ॥ జయశంకర్ IAS స్టడీ సర్కిల్
న్యూ బస్టాండ్ ప్రక్కన, కామారెడ్డి 9492153067

మిని అవనిగడ్డ - కామారెడ్డి Pranathi
DSC-SGT
క్లాసులు ప్రారంభమైనవి
శ్రీ ప్రణతి కామారెడ్డి
హాస్టల్ వసతి కలదు
Cell: 9440011131

ఛాయచిత్రకుడికి పురస్కారం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన ఛాయచిత్రకుడు కె.రాజశేఖర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్తమ పురస్కారం దక్కింది. కేటగిరి- 2లో ద్వితీయ బహుమతి దక్కింది. ఇటీవల రాజధానిలో జరిగిన కార్యక్రమంలో పౌర సంబంధాల కమిషనర్ నవీన్‌మిట్టల్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

సీపీఎస్ రద్దుకు పోరాటాలే మార్గం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుకు పోరాటాలే శరణ్యమని ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలో టీఎస్ సీపీఎస్ఈఏ తలపెట్టిన సామూహిక సెలవుకు టీపీఆర్‌టీయూ మద్దతు ప్రకటించింది. సెప్టెంబరు 1న నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మనోహర్‌రావు, ప్రతినిధులు సాయాగౌడ్, నర్సింగ్‌రావు, రవీందర్, లక్ష్మీరాజం, సీపీఎస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


సామూహిక సెలవులకు మద్దతు తెలుపుతున్న ప్రతినిధులు



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT